# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి..



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్..

2వ పేజీలో...




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 06, జూలై 2025 16 పేజీలు


## రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధే

# నా లక్ష్యం

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో అంతవరకే రాజకీయాలు.. ఆ తర్వాత వార్డు మెంబర్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మనకు ఓట్లు వేసిన గెలిపించిన ప్రజల మనోభావాలకు అనుగుణంగా నాయకులము అన్న విషయాన్ని మర్చిపోయి, ప్రజలకు సేవకులుగా వారి అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేసినప్పుడే ప్రజలు మనల్నను ఆశీర్వదిస్తారని, హక్కున చేర్చుకుంటారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలో1కోటి 56 లక్షల వ్యయంతో, వీణవంక మండలంలో 18 అంతర్గత సీసీ రోడ్లను నిర్మించగా, కరీంనగర్ నుండి వీణవంకకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బిజెపి పార్టీ శ్రేణులు బండి సంజయ్‌కుమార్ ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు.



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మంత్రి బండి సంజయ్‌ల చేతుల మీదుగా సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు..

8లో





బాత్ రూంలో హత్యకు గురైన బాలిక...?

# కోరుట్లలో దారుణం

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ లో దారుణం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం ఆదర్శనగర్ కు చెందిన ఆకుల రాము కుమార్తె ఆకుల హితిక్ష (5) పాప మిస్సింగ్ అయ్యింది. పాప ఆచూకీ కోసం వెతుకగాఒక ఇంటిలో గల బాత్రూంలో శవమై కనిపించింది. బాలిక మెడపై దారుణంగా కోసి బాత్రూంలో పడి వేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలిక హత్యకు గురైనట్లు ఆనవాళ్లు ఉండగా ఇంత దారుణానికి ఒడి కట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాలనీ వాసులు పోలీసులను కోరుతున్నారు..

2 లో..

మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటన మా పార్టీకి సంబంధం లేదు..

మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి.. జగన్

## మావోయిస్టు నేత దామోదర్..

# దళంలోనే ఉన్నాడు..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లను ప్రత్యేక్షంగా, పరోక్షంగా దెబ్బతీయడానికి పోలీసులు, సోషల్ మీడియాలలో కావలని చేసిన దుష్ప్రచారం పూర్తిగా అవాస్తవమని, మావోయిస్టు కమిటీ రాష్ట్ర నేత బడే దామోదర్ అలియాస్ చొక్కారావు మావోయిస్టు పార్టీలోనే తన విధులు నిర్వర్తిస్తున్నాడని, ఆయన ఎక్కడ లొంగిపోలేదని, ఎన్‌కౌంటర్‌లో మృతి చెందలేదని, ప్రజలు గమనించాలని పోలీసుల దుష్ప్రచారాలను ఖండించాలని, మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు తమ పార్టీకి ఎలాంటి సంబంధంలేదని మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శనివారం విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# మావోయిస్టు నేత దామోదర్.. దళంలోనే ఉన్నాడు..

## మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటన మా పార్టీకి సంబంధం లేదు.. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి.. జగన్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లను ప్రత్యేక్షంగా, పరోక్షంగా దెబ్బతీయడానికి పోలీసులు, సోషల్ మీడియాలలో కావలని చేసిన దుష్ప్రచారం పూర్తిగా అవాస్తవమని, మావోయిస్టు కమిటీ రాష్ట్ర నేత బడే దామోదర్ అలియాస్ చొక్కారావు మావోయిస్టు పార్టీలోనే తన విధులు నిర్వర్తిస్తున్నాడని, ఆయన ఎక్కడ లొంగిపోలేదని, ఎన్‌కౌంటర్‌లో మృతి చెందలేదని, ప్రజలు గమనించాలని పోలీసుల దుష్ప్రచారాలను ఖండించాలని, రాష్ట్ర మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు తమ పార్టీకి ఎలాంటి సంబంధంలేదని మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శనివారం విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సైతం మావోయిస్టు నేత దామోదర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు, అనారోగ్యంతో లొంగిపోతున్నట్లు ఇప్పటికి అనేకసార్లు ప్రచారం చేసారని, విప్లవ భావాలు కల్గిన ప్రజలను, ప్రజాస్వామ్యవాదులను గందరగోళం పర్చడానికి మానసిక యుద్దంలో భాగంగానే పోలీసులు ఈ దుష్ప్రచారం చేస్తున్నారని, మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల 26.06.2025న మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు మా పార్టీకి ఎలాంటి సంబంధంలేదని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో స్పష్టం చేసారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న పాశవిక ఆపరేషన్ కగార్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని, ఎన్‌కౌంటర్‌లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ సామాజిక సమస్యలపై, రాజకీయ సమస్యలపై అనిచివేతలపై ప్రజల పక్షాన ఉద్యమిస్తుందని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైంది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికి తెలిసిందే. ఇది ఇలా ఉండగా తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికి పోలీసులు మాత్రం ఉద్దేశపూర్వకంగా మావోయిస్టుపార్టీకి ప్రజలు ఎలాంటి సహకారాన్ని అందించకూడదని, సహకరించినవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని జగన్ పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ సభ్యులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలలో ఆమాయక ఆదివాసీ ప్రజలను పోలీస్ స్టేషన్‌లకు పిలిచి, బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి..

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్..

**ప్రభాతవార్త కొనరావుపేట :** జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశా లకు 5 కోట్ల 14 లక్షల రూపాయలతో చేపట్టిన అదనపు మోలిక వసతుల నిర్మాణం పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝతో కలిసి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. కేంద్ర మంత్రి వర్యులకు విద్యార్థులు మార్చి ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఘనంగా స్వాగతం పలికారు. అనంత రం విద్యార్థులచే ఏర్పాటు చేసిన వైజ్ఞ విజ్ఞాన పరికరాలు ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనకు తిలకించి వాటి వివరాలను ఆరా తీశారు. అనంతరం ఏఐ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించి తరగతి లో విద్యార్థులతో విద్యా భ్యాసన గురించి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఏకలవ్య పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడు తూ.. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 5 కోట్ల 14 లక్షల రూపాయలతో స్టాఫ్ క్వాటర్స్, కాంపౌండ్ వాల్, అంతర్గత సీసీ రోడ్లు, లైటింగ్, బాలురు బాలికల వార్డెన్ గృహం నిర్మించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. ప్రభుత్వం ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్లో అందిస్తున్న సౌకర్యాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా క్లిష్టమైన సమస్యల పరిష్కారం లభిస్తుందని, నూతన టెక్నాలజీ పిల్లలు అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి మంచి దేశ పౌరులు తయారు కావాలని అన్నారు. భారత దేశము ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఆర్.ఎస్. యాదవ్, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌తో చర్చలు జరుపుతారు..

# ఆదివాసీ ప్రజలకు అండగా ఉన్న మావోయిస్టులతో చర్చలు జరిపారా..?

## తెలంగాణలో కాల్పులు విరమణ ప్రకటించాలి.. మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి.. అభయ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** పొరుగుదేశమైన పాకిస్తాన్‌తో భారత ప్రభుత్వం శాంతి చర్చలు జరుపుతున్నారు. భారత గడ్డపై పుట్టి అణగారిన ఆదివాసీల మనుగడ కోసం వారికి అండగా నిలిచిన మావోయిస్టులతో చర్చలు జరపమనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ప్రభుత్వ వైఖరిని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని, తక్షణమే తెలంగాణ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ విలేకరులకు విడుదల చేసిన సుదీర్ఘలేఖలో డిమాండ్ చేసారు. గత నెల 29వ తేదిన నిజామాబాద్‌లో జాతీయ పసుపుబోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చిన కేంద్ర మంత్రి అమిత్‌షా కిసాన్ సమ్మేళన్‌లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆయుదాలు చేపట్టిన వారితో చర్చలు జరపదని, మావోయిస్టులు ఆయుధాలు వదిలి ప్రభుత్వానికి లొంగిపోవడం తప్ప మరోమార్గం లేదని, 2026 మార్చి 31కల్ల దేశం నుండి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని ఆయన ప్రకటించడం హాస్యస్పదం అన్నారు. మావోయిస్టులు ఇప్పటి వరకు 40వేల మంది ఆదివాసీలను హతమార్చారని, ఒక అబద్దపు ప్రకటన సైతం చేసారని, దానితో శాంతి చర్చలు జరపాలని కొందరు కాంగ్రెస్ నేతలు అంటున్నారని మావోయిస్టు పార్టీని నిందించడం సరైందికాదని కేంద్ర మావోయిస్టు నేత అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం చత్తీస్‌ఘడ్‌లో అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడి ముఖ్యమంత్రి మావోయిస్టులతో చర్చలు జరుపుతామని ప్రకటించిన విషయాన్ని మావోయిస్టు పార్టీ తన లేఖలో గుర్తు చేసింది. అనాడు ఎన్నికలకు ముందు బిజెపి పార్టీ తమ మ్యానిఫెస్టోలోనే మావోయిస్టులతో చర్చలు జరుపుతామని ప్రకటించిందని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం తాము చేసిన "జుమ్లా" అని ఇప్పుడు అమిత్‌షా కొట్టి పారేయవచ్చు. అది ఆయనకు అలావాటే అని అభయ్ లేఖలో దుయ్యబట్టారు. అనాటి నుండి అంతకుముందు మావోయిస్టు పార్టీ నాయకత్వంలో ఉద్యమ బలబలాలతో నిమిత్తం లేకుండా ప్రజల ప్రయోజనం కోసం మేము ఎప్పుడు చర్చలకు సిద్దమేనని ప్రకటిస్తూ వస్తున్నాము. అందుకు అధికార పార్టీలే సిద్దంగా లేవని లేఖలో వివరించారు. తెలంగాణలో నిర్దిష్ట సమయంలో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ మార్చి నెలలో చర్చలకోసం పిలుపునిచ్చిన ఆ తర్వాత అందుకు స్పందనగా మార్చి 28న మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్దం అంటూ భద్రత బలగాలను, క్యాంపులను పరిమితం చేయాలని చేసిన కొత్త క్యాంపుల నిర్మాణం ఆపి, చర్చల కోసం తగిన వాతవారణాన్ని ఏర్పరచాలని మావోయిస్టు పార్టీ ప్రకటించడం జరిగిందని అభయ్ తన లేఖలో గుర్తు చేసారు. ఆ తదుపరి మావోయిస్టు పార్టీ ఏకపక్షంగా నెల రోజుల పాటు కాల్పుల విరమణ పాటిస్తామని, నిజాయితీ ప్రకటించినప్పటికి మోది, అమిత్‌షాలు, భద్రత బలగాలు మావోయిస్టు పార్టీని తమ జల్-జంగల్-జమీన్- ఇజ్జత్‌ల కోసం ఆదివాసీలు కొనసాగిస్తున్న ప్రతిఘటన


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ

పత్రికా ప్రకటన


01-07-2025

ఉద్యమాలను తుదముట్టించే ఉద్దేశంతో దాడులను కొనసాగిస్తునే వస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. అపరేషన్ కర్రగుట్టలతో సహా ఎన్నో దాడులు జరిపి, మేము కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత 85మందికి పైగా మావోయిస్టు నేతలను, పిఎల్జిఎ కార్యకర్తలను, సైనికులను చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం మట్టుపెట్టిందని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజులతో సహా ఎంతో మంది నాయకులను చుట్టుముట్టి చంపిందని లేఖలో పేర్కొన్నారు. మరికొందరు నేతలను అనారోగ్యంతో చికిత్స పొందుతున్నప్పుడు ఒంటరిగా ఉన్నప్పుడు పట్టుకుని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపిందని, వారితో పాటు ఆదివాసీలను కాల్చి చంపారని, మావోయిస్టులుగా ప్రకటించిందని అధికార ప్రతినిధి అభయ్ లేఖలో పేర్కొన్నారు. కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టుల శవాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించకపోవడం అడ్డంకులు కల్పించడం, శవాలను భద్రపర్చకుండా కుళ్లిపోయేల చేసారని, కనీస మానవ విలువలు కూడా పాటించకుండా చేసారని అభయ్ లేఖలో పేర్కొన్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందాలను భారత ప్రభుత్వం, భద్రత బలగాలు ఉలంఘిస్తున్నాయని తమ అగ్రనేతలు కామ్రేడ్ బస్వరాజు, కామ్రేడ్ నాగేశ్వర్‌రావులతో పాటు ఎనిమిది అగ్రనేతల శవాలను వారి బంధువులకు అప్పగించలేదని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. ఎవరికి భయపడేది లేదని, అడవులను రక్షించడానికి ఇప్పటికి చర్చల ప్రతిపాదన వెనక్కి తగ్గేదిలేదన్నారు. నాటి వాజ్‌పేయ్ ప్రభుత్వ పాలన కాలం నుండి ఇంత వరకు ఈశాన్య రాష్ట్రాలలో ఆయుదాలు ధరించిన మిలిటెంట్ పార్టీలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు కొనసాగించింది. అందులో నరేంద్ర మోడి ప్రభుత్వం నేటికి చర్చలు కొనసాగిస్తున్నది. వారితో చర్చలు జరుపడానికి లేని ఇబ్బంది మావోయిస్టులతో చర్చలు జరపడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారని లభయ్ లేఖలో ప్రశ్నించారు..? పహాల్గామ్‌లో టెర్రరిస్టులు జరిపిన దాడి వెనుక పాకిస్తాన్ ప్రభుత్వం ఉందంటూ అక్కడ దాడులు జరిపిన ప్రభుత్వం పాకిస్తాన్ సైన్యంతో శాంతి చర్చలు జరిపి, కాల్పుల విరమణ పాటించినప్పుడు మావోయిస్టు పార్టీతో చర్చలు జరపడానికి సిద్దపడడం లేదని మాటిమాటికి ఇజ్రాయిల్, పాలస్తీన, రష్యా, ఉక్రెయిన్ ప్రభుత్వాలకు చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రభుత్వాలకు సలహాలు ఇస్తున్న భారత ప్రభుత్వం తమ దేశంలోని సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని మావోయిస్టు నేత అభయ్ తన లేఖలో ప్రశ్నించారు. బస్వరాజును హతమార్చిన రోజునే గడ్చిరోలి అడవుల్లో లక్ష 20వేల చెట్లను నరకడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ఇది ఒక కుట్ర కాదా..? దీని వెనుక ఎజెండాలేదా..? అంటూ అభయ్ లేఖలో ప్రశ్నించారు. ఆదివాసీ భూములను కాజేయడమే ఎజెండాగా పెట్టుకుని కార్పోరేట్ శక్తులకు చేయుతనిస్తున్నారన్నారు. మేదావివర్గాలు, హక్కుల సంఘాలు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్ శాంతి చర్చల కమిటీ తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసి, కాల్పుల విరమణ పాటించి, శాంతి చర్చలు జరిపి కోరిన విషయాన్ని మావోయిస్టు నేత అభయ్ తన లేఖలో గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మినహా అన్ని రాజకీయ పార్టీలు కాల్పులు విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. అమిత్‌షా ప్రకటనలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా ఖండించిన విషయాన్ని లేఖలో అభయ్ గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కాల్పుల విరమణ ప్రకటించేలా చొరవ తీసుకోవాలన్నారు. ఆదివాసీలపై మారణహోమాన్ని ఆపడానికి వారి సహాజ సంపద వారికే దక్కేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల్పుల విరమణ ప్రకటించాలని, శాంతి చర్చలు జరపాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తన సుదీర్ఘ లేఖలో డిమాండ్ చేసారు.

# నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్న సింగరేణి

◆ పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద రావు
◆ పాఠశాల ఉపాధ్యాయులకు సిబిఎస్ఇ సెలబస్‌పై శిక్షణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
సింగరేణి పాఠశాలలో విద్యార్థుల సమగ్ర ఎదుగుదల, నాణ్యమైన విద్యను అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద రావు అన్నారు. సింగరేణి పాఠశాలలో సిబిఎస్ఇ సెలబస్‌ను అమలు చేసే దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఉపాధ్యాయులకు ఎన్‌సిఓఏ క్లబ్‌లో రెండు రోజుల ప్రత్యేక శిక్షణను శనివారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబిఎస్ఇ సిలబస్ అమలుతో విద్యార్థుల భవిష్యత్తుకు మేలు జరుగుతుందని అన్నారు.




ఉపాధ్యాయులు ఈశిక్షణ ద్వారా తమ బోధనా నైపుణ్యాలను మరింత మెరుగు పర్చుకోవాలని వారు అన్నారు. డాక్టర్ జయ శ్రీ నాయక్, అరుముళ్ల అనుపమదేవి సిబిఎస్ఇ ప్రాముఖ్యత, సిలబస్ పాటర్న్, విద్యా ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, కరిక్యులర్ అండ్ ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిట్స్, మోడర్న్ టీచింగ్ మెతడాలజీస్, బ్లోమ్ టాక్సానమీ, స్టూడెంట్ సెంట్రిక్ పద్ధతులు వంటి విషయలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుందరేన రావు, ఉపాధ్యాయులున్నారు.

## బాసర త్రిబుల్ ఐటిలో ఎంపికైన విద్యార్థినికి సన్మానం

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



బాసర త్రిబుల్ ఐటీ లో ఎంపికైన వైశ్య విద్యార్థిని విశ్వనాథుల వాగ్దేవి నీ పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం రాంబాబు ఆద్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైశ్య విద్యార్థిని బాసర త్రిబుల్ ఐటీ లో సిటు సాధించడం గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలోఆర్య వైశ్యా సంగం కార్యదర్శి ఎల్మీ రవి సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ చిట్టి మిల్లి శ్రీనివాస్ మహిళా మండలి అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత మైలారపు సంతోషినీ ఆరుగుభూలక్ష్మీబండారి రాధిక కోట ధనలక్ష్మి ్మ ఎల్మి జ్యోతి చిట్టి మిల్లి సురేఖ జొన్న చర్విత పడిగెల హారిక పాల్గొన్నారు.

## పెద్దపల్లి ట్యాంక్ బండ్, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ట్యాంక్ బండ్, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని పెద్దపల్లి మున్సి పల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. వంద రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్‌పై (ఎల్లమ్మ గుండమ్మ చెరువు) సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లతో కలిసి చెరువులోని చెత్తను, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ వాటర్ బాటిల్స్, తిను బండ రాలు, ట్యాంక్ బండ్‌పై వేయకుండా అక్కడ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్స్‌లో వేయాలని, అలాగే పూజ సామగ్రి చెరువులో వేయకుండా మెట్లపైన ఉంచా లని అన్నారు. అందుకు పర్యాటకులు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

న పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్, ఎంబిఎ విద్యార్థులకు నిర్వహిస్తున్న క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ శనివారం ముగిసింది. ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్‌ను నిర్వహించారు. 200 మంది గాను 118 విద్యార్థులు ఎంపిక య్యారు. కళాశాల చైర్మనన ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులను ఎంపిక చేయుటకు వచ్చిన కంపెనీలకి ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఎ.నవత మాట్లాడుతూ తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష ్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంతోపాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఉన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని శానగొండ గ్రామానికి చెందిన అరెల్లి శంకరయ్య గౌడ్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శుక్రవారం సాయం త్రం మృతి చెందారు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వ్యక్తిగత డ్రైవర్ ఆరెల్లి శివాజీ యొక్క తండ్రి శంకరయ్య గౌడ్ మరణించిన విషయం ఎమ్మెల్యేకు తెలవగానే శనివారం వారి స్వగ్రామానికి వెళ్లి శంకరయ్య గౌడ్ ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు అలాగే రూపు నారాయణపేటలో గ్రామంలో గురువారం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన రాపర్తి రాజేందర్ కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బీజేపీ మండల కమిటీ నియామకం

ఓదెల ప్రభాతవార్త:
ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ బూత్ స్థాయిలో బలంగా విస్తరించేందుకు రాష్ట్ర పార్టీ మార్గదర్శకత్వంలో శుక్రవారం మండల కమిటీని నియమించారు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, ప్రధాన కార్యదర్శి అలాగే పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్,జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయి ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి శ్రీనివాస్, రామనేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, జీదుల రాజయ్య; ప్రధాన కార్యదర్శులుగా మెరుగు సారంగం, మేడుదుల రాజకుమార్; కార్యదర్శులుగా ఇల్లందుల అంజిబాబు,రెడ్డి శ్రీకాంత్,శిలారపు మహేష్, బానావత్ సరిత; కోశాధికారులుగా నోముల వెంకటరమణారెడ్డి, వీరస్వామి, అది కిషన్ రావ్‌లను నియమించారు. అలాగే 35 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా నియమించారు.ఈ కమిటీ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని అలాగే ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ తమలక్ష ్యమని, రాబోయే స్థానిక సంస్థలతోపాటు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## సింగరేణి ఆసుపత్రిలో రక్తదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువా ద్వారా 5 గురు శనివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్త దాతలకు సర్టిఫికేట్లు, మం దులు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో లయన్ డాక్టర్ లక్ష్మి ్మ వాణి, ప్రెసిడెంట్ లయన్ బీనా సింగ్, సెక్రటరీ లయన్ శశికళ, జోన్ ఛైర్ పర్సన్ సునీత, లయన్ స్వరూప పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలను పలువురు అభినందించారు.



## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించబడును

**-కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించబడిన కమిషనర్ పేర్కొన్నారు పటాన్ని క్లీన్ సిటీ గా ఉంచడమే లక్ష ్యంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పేర్కొన్నారు వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ 11వ వార్డులో తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి , శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను, వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని కోరరు రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో జరిమానా విధించబడునని తెలిపినారు. మెట్పల్లి పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపిపారు. వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన చేస్తూ వార్డులో ఉన్నటువంటి పూల కుండీలలో, కుండలలో ఉన్న నీటిని దోమలు వ్యాప్తి చెందకుండా తీయించడం జరిగిందని తెలిపిపారు. వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా, విష జ్వరం రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీ ఇంటి లోపల కూలర్లలో పూల కుండీలలో డ్రమ్ములలో నీళ్ల నిలువ ఉండకుండా చూడాలని ఎప్పటికప్పుడు నీరును మార్చి వేయాలని తెలిపినారు. మీ ఇంటి లోపల ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపిపారు. మెట్పల్లి పట్టణమును క్లీన్ సిటీగా తయారు చేద్దామని తెలిపిపారు ప్రజలు రోడ్లమీద గాని మురికి కాలువలు గాని చెత్త వేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ ఎండి నిజాం అశోక్ నరేష్ నరసయ్య వార్డు ఆఫీసర్ ప్రేమలత ప్రజలు పాల్గొన్నారు

## ఎస్టిలకు సౌకర్యాలు కల్పించాలి

-తండాకు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలి
-కండ్లపెల్లి ఎస్టీలకు ఇళ్ళు మంజూరు చేయాలి..
-మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నేత మహంకాళి రాజన్న విజ్ఞప్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ఊరికి ఆమడ దూరంలో అడవిలో విసిరేసినట్టు ఉన్న ఎస్టీలకు ఇళ్ళు లేక నాన ఇబ్బందులు పడుతున్నారని వారికీ ఇళ్ళు మంజూరు చేయడమే కాకుండా ఆ తండాకు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క విచారించి అర్హులందరికి తక్షణమే ఇళ్ళు మంజూరు చేయాలనీ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను అదేశించారాని రాజన్న శనివారం తెలిపారు.

## ఈర్ష, అసూయ, అహం, ద్వేషాలను త్యజించాలి

బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ



**కోరుట్ల, ప్రభాతవార్త :** మనిషి తనలోని ఈర్ష, అసూయ, అహం, ద్వేషాలను విడిచిపెడితే పరిపూర్ణ ఆనందం లభిస్తుందని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శ్రీ నారద మహా పురాణ సప్తాహంలో 2వ రోజు శనివారం వైభవంగా జరిగింది. సమితి అధ్యక్షులు మంచాల జగన్, కోశాధికారి రేగుంట రాజారాం దంపతులు గురువందన కార్యక్రమం నిర్వహించారు. ప్రవచనంలో భాగంగా వ్యాసుడు రచించిన అష్టాదశ మహా పురాణాలు మన దైనందిన జీవన విధానానికి మార్గదర్శకాలన్నారు. ఈర్ష, అసూయ, అహంకారం, ద్వేషం అనే గుణాలు కలిగి ఉన్నవారు శత్రువులను పెంచుకుంటారని నారద పురాణంలో చెప్పబడిందన్నారు. ఈ గుణాలు కలిగిన వ్యక్తులు బంధు, మిత్రులకే కాకుండా చివరికి భార్య, బిడ్డలకు కూడా శత్రువుగా మారుతారని పేర్కొన్నారు. ఈ గుణాలను అదుపు చేసుకొని, జయించిన వ్యక్తి అందరి చేత ప్రేమించబడి గౌరవప్రదంగా జీవిస్తాడని, వేదవ్యాస భగవానులు చక్కగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, భోగ శ్రీధర్, మేడి లక్ష్మీకాంతం, ఎలిమి శంకర్, కంటాల రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస్ట్రో స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఏర్పాటుచేసిన స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ పట్టణంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ రాష్ట్రంలో అన్ని గ్రూపుల్లో ప్రథమ స్థానాలు సాధించి కోరుట్లకు వన్నెతెచ్చారన్నారు. విద్యార్థులు ఆశా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల, కళాశాలల నిర్వహకులు బారీ, మహదేవ్, సత్యనారాయణ, దీపక్, రమేష్, వెంకటేష్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, నరేష్, ప్రవీణ్, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్బియం కళాశాలలో గోరింటాకు వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని పిఆర్బియం కళాశాలలో గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు గోరింటాకు పెట్టుకొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే గోరింటాకు ఈ మాసంలో వాడితే శరీరంలో వేడిని తొలగించి కొన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తుందన్నారు. గోరింటాకు సంతోషానికి అభివృద్ధికి ప్రతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న 100 రోజుల కార్యక్రమం

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

కోరుట్ల, ప్రభాతవార్త :



100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ పలు వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ పనులను, డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పలు వార్డులలో తడి చెత్త, పొడి చెత్త, హానికార చెత్త గురించి అవగాహన కల్పించారు. 23వ వార్డులో మిషన్ భగీరథ వాటర్ లో క్లోరినేషన్ లెవెల్స్ పరిశీలించడం జరిగింది. మురికి కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యవేక్షణ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షత్రియ సమాజ్ సంఘ అభివృద్ధి కి కృషి

క్షత్రియ సమాజ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ సంఘ కార్యాలయంలో నూతన సభ్యుల ప్రమాణం స్వీకారం ఘనంగా జరిగింది. కాగా సోమ వంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ సంఘం అధ్యక్షు డిగా ధోండి నందలాల్, ప్రధాన కార్యదర్శి గా శికారి గోపికృష్ణ, కోశాధికారిగా జమన్ జ్యోతి, రాజేంద్రప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సభ్యులకు సంఘ సభ్యులు శాలువతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి మీ అందరి సహాయ సహ కారాలతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు శికారి విశ్వనాథం, శికారి విజయ్, గంటెడి శ్రీనివాస్, జమన్ జ్యోతి శ్రీనివాస్, బచ్చావల సంజీవ్,బదాం పురుషోత్తం,చావ్ల లక్ష్మీ నారాయణ, బచ్చవాల కిషన్, గంగా మోహన్ బచ్చవాల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు

## వారాహి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారికి హోమం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హోమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ సందర్భంగాగణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అదువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## నూతన ఎస్ఐ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవిని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంతం రాజాం, మాజీ ఎంపీటీసీ చేపూరి క్రిష్ణరెడ్డి, పడాల లచ్చయ్య, బీసీ సెల్ అధ్యక్షులు లింబాద్రి, దాసరి రాజేష్, మాజీ యూత్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి భూమయ్య, మల్లారెడ్డి, మల్లేషం, తిరుపతి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## గ్రామీణా ప్రాంత విద్యార్థులకి బాసటగా దోసిలి ఫౌండేషన్



**భీమారం, ప్రభాతవార్త :** వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో సాకారం అయినా మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకి అవసరమైనా సన్సగత నిధి(కార్పస్ ఫండ్) కోసందోసిలి ఫౌండేషన్ ద్వారా రూ. 50వేలను శనివారం సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కళాశాల అభివృద్ధి కమిటీని కలిసి అందచేశారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూఈ ప్రాంత చిరకాల వాంఛ నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గ్రామీణాభివృద్ధి కి విద్యనే ముఖ్యకారణమని, ఈ ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు కావడం ద్వారా పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకి లాభం చేకూరుతుందన్నారు. భవిష్యత్తు లో మన కళాశాల అన్ని విధాలా అభివృద్ధికి సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మార్గం నర్సారెడ్డి, వైస్ చైర్మన్ పుల్లూరి దేవయ్య, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, కాలేజ్ కమిటీ సభ్యులు అంగడి ఆనందం, చేపూరి నాగరాజు, మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగుని రాజగౌడ్, ఎడమల రాజేందర్ రెడ్డి, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండల కేంద్రంలోని సిపిఐ నాలుగవ మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా మణుగూరు హనుమంతు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, సమస్యల పరిష్కారం కొరకు సమరశీల పోరాటాలు ఉద్యమాలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా అర్హులైనటువంటి పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. యువ వికాసం పథకంలో పారదర్శకత పాటించాలని అన్నారు. గత ప్రభుత్వ విధానాలే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా అర్హులైనటువంటి పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులకు దోపిడికి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు సమస్యలు ఉన్నంతకాలం సిపిఐ పార్టీ ఉంటుందన్నారు. అనంతరం భీమారం మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా కొండ రాజయ్య, సహాయ కన్వీనర్ పల్లి రాములు, మారు రాజిరెడ్డి, కోశాధికారిగా మద్రిపల్లి ప్రేమలత ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పలువురు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు సంస్కారం అందించాలి

## గీతా విద్యాలయం అధ్యక్షుడు డాక్టర్ చింత రమేష్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :





విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం అందిస్తేనే అది నిజమైన విద్య అని గీతా విద్యాలయం అధ్యక్షుడు డాక్టర్ చింత రమేష్ అన్నారు. సరస్వతీ విద్యాపీఠం అనుబంధ గీత విద్యాలయం పాఠశాల 1995-96 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు పాఠశాలకు రూ. ఒక లక్ష విలువైనడెస్కను అంద జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ చింత రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలు కేవలం ర్యాంకుల సాధన కోసం మాత్రమే పాకులాడుతున్నాయని, ఒక్క సరస్వతీ విద్యాపీఠం అనుబంధ గీతా విద్యలయం పాఠశాలలో మాత్రమే చదువుతోపాటు సం స్కారం, క్రమశిక్షణ, దేశభక్తి లాంటి లక్షణాలు అలవాడతాయని తెలిపారు. సంస్కారం లేని చదువు వ్యర్థమని ప్రతి ఒక్కరు చదువుతోపాటు సంస్కారం, క్రమశిక్షణను అలవర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎన్నమనేని అశోకరావు, బండారి కమలాకర్ రావు, తాళ్ల పెల్లి లక్ష్మణరావు అనంతుల కిషోర్, గడ్డం మహిపాల్ రెడ్డి, కంది రాజేశం, కట్టా చంద్రశేఖర్, బెజ్జంకి సంపూర్ణ చారి జిట్టవేణి అరుణ్ కుమార్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన బిజెపి నాయకులు మదన్ మోహన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిం చిన రామచంద్రరావును శని వారం బిజెపి జగిత్యాల జిల్లా బిజెపి నాయకులు, సీనియర్ న్యాయవాది చిలుకమర్రి మదన్ మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ చందర్ రావు కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:





తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు స్థానిక కృష్ణానగర్ మరియు శివవీధిలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించినటువంటి ఆల్ఫోర్స్ బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ తమ ప్రేమ ఆప్యాయతలను చూపిస్తున్నారు, మతాలకు అతీతంగా బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకత అని ఆయన అన్నారు,విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ తల్లి మైసమ్మ పోచమ్మ తెచ్చామమ్మ బోనం అమ్మ బోనమే మా దైవం నృత్యాలు అందర్నీ ఆకర్షింప చేశాయి సుమారు 50 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తపోవన్ హైస్కూల్లో గోరింటాకు సంబరాలు





జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఆషాడ మాసం సందర్భంగా శని వారం తపోవన్ హై స్కూల్లో గోరిం టాకు సంబరాలు ఘనంగ నిర్వహిం చారు.ఈ సందర్భంగా పాఠ శాలలోని విద్యార్థులు అందరూ గోరిం టాకు తమ తమ చేతులకు అలం కరించు కున్నారు. కరెస్పాండెంట్ గోరిం టాకు విశిష్టతను మన సాంప్రదా యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో సం బరంగా పాల్గొన్నారు.చిన్నారులు తమ ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ అనుమల్ల శ్యామ్ ప్రిన్సిపల్ శ్వేత ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొ న్నారు.

## జ్యోతి ప్లే స్కూల్‌లో ఆషాఢ మాసపు గోరింటాకు వేడుక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆషాఢ మాసపు గోరింటాకు వేడుక పేరిట శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఇది ఆషాడ మాసంలో మహిళలు జరుపుకునే ఒక సాంప్రదాయ వేడుక. ఈ వేడుకలో మహిళలు గోరింటాకును చేతులకు, కాళ్లకు పెట్టుకుంటారు. ఇది ఒక సాంస్కృతిక మరియు ఆరోగ్య పరమైన ఆచారం.ఆషాడ మాసంలో వచ్చే వర్షాల వల్ల వాతావరణం చల్లగా మారుతుంది. ఈ సమయంలో గోరింటాకు పెట్టుకోవడం వలన చర్మ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని నమ్మకం.శరీరంలోని వేడిని తగ్గిం చడానికి, చల్లదనాన్ని అందించడానికి గోరింటాకు ఉపయోగ పడుతుంది. అలాగే, గోరింటాకు లో కొన్ని ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ఇది చర్మ ఆరోగ్యానికి మంచిది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్యలో ప్లాస్టిక్ నివారణకై ర్యాలీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మాట్ లివింగ్ కార్య క్రమాల నిర్వహణలో భాగంగా ప్లాస్టిక్ నివారణ కై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ సచిన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల జరిగే ప్రమాదాల గురించి పిల్లలకు చక్కగా చెప్పారు.అనంతరం పిల్లలు నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు. అలాగే విద్యార్థుల యొక్క తల్లిదం డ్రులకు కూడా ప్లాస్టిక్ ఎంత ప్రమాదకరమో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్ సచిన్ డీన్ శ్రీనివాస్ బిడారి ,ఐపిఎల్ ఇంచార్జి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

■పోస్టర్‌ను ఆవిష్కరించిన పార్టీ నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్ట ణంలోని కరీంనగర్ స్థానిక సంస్థల ఎ మ్మెల్సీ ఎల్ రమణ కార్యాల యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరా నికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఎల్.రమణ సూచన మేరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ద్వార మంగళవారం 9 గంటల నుండి 1 గంట వరకు శుభమస్తు ఫంక్షన్ హాల్ " టౌన్ హాల్" లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వార ఉచిత మెగా వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం నాయకులు హెల్త్ కేర్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న పోస్టర్ ను ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఆర్ఎంపి లు పరిధి దాటి వైద్యం చేస్తే చర్యలు

### మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండల,పట్టణ పరిధిలోని ఆర్ఎంపిలు పరిధి దాటి వైద్యం చేస్తే,మందులు విక్రయయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని



మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి అన్నారు.మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఆర్ఎంపీల క్లినిక్ లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా అంజిత్ రెడ్డి మాట్లాడుతూ..ఆర్ఎంపీలు పరిధిని దాటి వైద్యం చేయకూడదని,రోగులకు సలైన్లు పెట్టడం,ఇంజక్షన్లు చేయడం, అతిగా అనవసరమైన ఆంటీబయాటిక్ లాంటి మాత్రలు వినియోగించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడకూడదని హెచ్చరించారు.అలాగే రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని,క్లినిక్ బోర్డుల పైన ప్రథమ చికిత్స కేంద్రము అని మాత్రమే ఉండాలని అన్నారు.ఈతనిఖీల్లో హెల్త్ సూపర్వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో కేంద్రం కొత విధించడంతో రైతుల అవస్థలు

### -టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి కరం

మెట్ పల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రానికి రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి అందాల్సిన యూరియాలో కేంద్ర ప్రభుత్వం కోత విధించడంపై రైతులు అవస్థలు చెందడంతో పాటు,ఆందోళన చెందు తున్నారని టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన శని



వారం హైదరాబాదు నుండి చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాటాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు.వ్యవసాయ రంగంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్న రైతంగానికి కేంద్ర ప్రభుత్వం యూరియా కోటాలో కోత విధించడం రైతులకు ఆశనిపాతంల మారిందని ధ్వజమెత్తారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో సాగు ఊపందుకుంటున్న తరుణంలో, యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, మరోపక్క రాష్ట్ర విజ్ఞప్తులను కేంద్ర ఎరువుల కార్యాలయం పట్టించుకోని పరిస్థితి నెలకొందని,ఈ విషయమై ఇదివరకే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు కేంద్రాన్ని కోరారని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో యూరియా వినియోగం అధికంగా ఉంటుందని, కేంద్రానికి రైతులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను సకాలంలో అందించి,రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి రైతుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## .రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న అమరేశ్వర్

మెట్పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి సామాజిక ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డా. అమరేశ్వర్ 2025 సంవత్సరానికి గాను మెడికల్ ఎక్స్ లెన్స్ అవార్డు శనివారం హైదరాబాద్ లో అందుకున్నారు.ప్రతి సంవత్సరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన వారికి ఇచ్చే ఇట్టి అవార్డును హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సమక్షంలో,జిల్లా కలెక్టర్ హరి చందన చేతుల మీదుగా అందుకున్నారు.ఈసందర్భంగా పట్టణానికి చెందిన వైద్యులు,పలువురు నాయకులు డాక్టర్ అమరేశ్వర్ కు శుభాకాంక్షలు తెలియ



## నిశ్శబ్దం పుస్తక రచయితకు ఘన సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీ పెరంబదూర్ లింబగిరిస్వామి ఇటీవల నిశ్శబ్దం అనే పుస్తకంను రచించాడు. కాగా ఆయనను శనివారం బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు ఎనుగందుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడంతో పాటు, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రచయిత లింబగిరి స్వామి మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఇక్కడ తహసీల్దార్ రమేష్ గౌడ్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, నాయకులు గడ్డం అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ భవనానికి నిధులు మంజూరు చేయించండి

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని దుబ్బవాడ మున్నూరు కాపు యువజన సంఘ సభ్యులు శనివారం బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబును కలిసి కాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువజన సంఘ భవనానికి ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి సంఘ భావన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా యాదగిరి బాబు త్వరలోనే ఎంపీ అరవింద్ తో మాట్లాడి యువజన సంఘ భవనానికి సంబంధించిన నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.వారి వెంట బీజేవైఎం రాష్ట్ర నాయకులు ధోనికెల నవీన్, తోట ప్రసాద్, దోమకొండ రమేష్, మెడికల్ లక్ష్మణ్, అడిగిన పెద్ద గంగారాం, జంగిటి చిన్న వెంకటి, బిజెపి నాయకులు తుకారాం గౌడ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు అయిండ్ల అమూల్య, పత్తిరెడ్డి హరిణి ఇద్దరూ బాసర ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించారు. గత మాసంలో వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో అయిండ్ల అమూల్య 561 మార్కులతో మండల టాపర్గా నిలిచి ట్రిబుల్ ఐటీ సాధించగ ,542 మార్కులు సాధించిన పత్తిరెడ్డి హరిణి సీటు సాధించింది. అమూల్యది స్వగ్రామం ఎర్దండి కాగా హరినిది ఇబ్రహీంపట్నం మండల కేంద్రం. విద్యార్థులను ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు నరేష్, ఉజ్వల, మహేష్, రాజేందర్, రాము, శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## మెట్ పల్లి సిల్వర్ జ్యువెల్లరీ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్పల్లి సిల్వర్ జువెల్లరీ మర్చంట్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం రాత్రి పట్టణంలోని స్వర్ణకార సంఘంలో నిర్వహించారు.అధ్యక్షుడిగా తోగిటి రమేష్,ఉపాధ్యక్షుడిగా బిజ్జారపు రఘునాథ్,ప్రధాన కార్యదర్శిగా కోటగిరి తిరుమల చారి, కోశాధికారిగా తునికి శ్రీనివాస్,సహాయ కార్యదర్శిగా వేములవాడ రాజశేఖర్ లు ప్రమాణ స్వీకారం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడీఈ దురిశెట్టి మనోహర్,టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ కోటగిరి వెంకట స్వామి,స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్, ఎన్నికల అధికారులు డివిఎస్ చారి, నాంపల్లి శ్రీనివాస్,స్వర్ణకార, వ్యాపార సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం వేగమంతమయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు శనివారం రోజున జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని రాష్ట్రంలోనే మన జిల్లా చూడాలని.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సెక్టర్ ఆఫీసర్లకు అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను ఇంటి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటవెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. వన మహోత్సవం లో భాగంగా అధికారులుపూర్తి బాధ్యత తీసుకోవాల మొక్కలు నాటడం ఎంత గొప్పదో సంరక్షి ంచడం అందరి అందరి బాధ్యత అని అధికారులకు సూచించారు. మొక్కలు నాటడం కొరకు పూర్తి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ కార్యక్రమంలో జిల్లా ఆదన కలెక్టర్ బిఎస్ లత, పిడి డి ఆర్ డి ఏ రఘువరన్, హౌసింగ్ డి ఈ భాస్కర్ డిపిఓ మదన్మోహన్ ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ పంటకు మద్దతుగా ప్రభుత్వ సహాయం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఆయిల్ ఫామ్ పంటకు మద్దతుగా ప్రభుత్వం సహాయం అందిస్తున్నట్లు జిల్లా ఉద్యానవన అధికారి లత అన్నారు. శనివారం గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఆయిల్ ఫామ్ పంటపై వ్యవసాయ అధికారులతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2102 ఎకరాలకు పైగా ఆయిల్ ఫామ్స్ సాగు అవుతున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 128 ఎకరాల్లో వంట సాగు అవుతున్నట్లు వివరించారు. ఈ ఏడు 2 వేల ఎకరాల పంట సాగు లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం బైబ్యాక్ అగ్రిమెంట్ ద్వారా రైతుల ఉత్పత్తిని నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు.



ప్రతినెల పారదర్శకంగా ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అధికారి లోకేష్, వ్యవసాయ అధికారులు సాయి తేజ, ప్రవీణ్, ప్రీ యూనిక్ మేనేజర్ ప్రేమ్ సాయి రెడ్డి, అధికారి హరీష్, కమలాకర్ రెడ్డి, రంగారావు తదితర రైతులు పాల్గొన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటాలనుకున్న రైతులు ఉద్యానవన శాఖ అధికారులను గాని, వ్యవసాయ, ప్రియునిక్ అధికారులను సంప్రదించాలని కోరారు.

## పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నిలిచిన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిరక్ష్యల్లి చేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు




బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని అన్నారు . ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు కడారీ శివ, నాయకులు జశ్వంత్, సుశాంత్, మహేష్, సంతోష్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి వైద్యానికి ప్రభుత్వ తోడ్పాటు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 84 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సాయ నిధి 25.53 లక్షలు, 33 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 33 లక్షల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం ద్వారా ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి బిల్లుల చెల్లింపులతో ఇబ్బందిపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ సహాయం ఊతమిస్తుందన్నారు. వైద్యపరంగా ఎవరూ ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్‌తోపాటు సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన



చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, పార్టీ నాయకులు పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, చిట్టి ఆనంద రెడ్డి, మామిడి నరేష్, మామిడి రాజు, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయ్, తిరుపతి తోపాటు లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘం అధ్యక్షుడు గా బండి దేవేందర్ యాదవ్ విజయం.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం కార్యాలయంలో జరిగిన మండల యాదవ సంఘం ఎన్నికల్లో సమీప అభ్యర్థి మాసం భాస్కర్ పై 8 ఓట్లతో బండి దేవేందర్ యాదవ్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం ఎన్నికల్లో భారీ విజయాన్ని కట్టబెట్టిన మండల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు..యాదవ సంఘం బలోపేతానికి, ఐక్యతకు, అభివృద్ధికినిరంతరం కృషి చేస్తానని దేవేందర్ యాదవ్ పేర్కొన్నారు. అనంతరం తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు గా భారీ విజయం సాధించిన బండి దేవేందర్ యాదవ్ కు పూలమాలవేసి, శాలువాతో సత్కరించి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. యాదవ సంగం అభివృద్ధికి, బలోపేతానికి, ఐక్యతకు కృషి చేయాలని మండల అధ్యక్షుడు దేవేందర్ కు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఐ ఐ ఐటీ బాసరకు ఎంపికైన విద్యార్థులు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*





జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారంలో చదివిన గొడుగు భావన, మారవేని శరణ్యలు ఐ ఐ ఐ టి బాసరకు ఎంపికైనట్లు ప్రాధానోపాధ్యాయులు రాణి పేర్కొన్నారు. బాసర కళాశాల శుక్రవారం విడుదల చేసిన జాబితాలో పేర్లు నమోదు కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకొని మంచి స్థానంలో ఉండాలని కోరారు. అంతే కాకుండా రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు 11 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, శ్రీను, సురేష్, శ్రీనివాస్, ఆనంద్ కుమార్, దావీద్, సంజీవ్, శ్రావణ్ పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## బాసర ట్రిపుల్ ఐటి కి ఎంపికైన జ్ఞాన దీప్ విద్యార్థిని.

*.....ఎల్లారెడ్డిపేట జులై 04 ప్రభాత వార్త*



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞాన దీప్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన పెరుమాండ్ల సుస్వర బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండంట్ మిట్టపల్లి లక్ష్మి నారాయణ తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో మండల ర్యాంకులు సాధిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దిటుగా ర్యాంకులు సాధిస్తున్నామని తెలిపారు ట్రిపుల్ ఐటి కి ఎంపికైన సుస్వర ను అభినందించారు విద్యార్థుల అభివృద్ధికి కృషిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు

## గుండెపోటుతో జర్నలిస్టు మృతి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గుండెపోటుతో జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్ శనివారం మృతి చెందారు. ప్రముఖ టీవీ ఛానల్ లో ఘర్దాసు ప్రసాద్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నాడు. సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ ప్రసాద్ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి పండి సంజయ్ ప్రసాద్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి ఫోన్ పొన్నం ప్రభాకర్ , వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రసాద్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు నాయకులు ప్రసాద్ పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జయంత్ అధ్యక్షతన ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు . సీనియర్ జర్నలిస్టు భద్రాచలం, టీవీ నారాయణ, మల్లికార్జున్, బాలు జర్నలిస్టులందరూ పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రసాద్ కుటుంబానికి అండగా మాజీ మంత్రి కేటీఆర్ ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలను పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి తో అందజేశారు . కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలను జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపితో అందజేశారు. పలువురు నాయకులు ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## శిబిరం ప్రజాసేవలో రోటరీ క్లబ్ ముఖ్య పాత్ర పోషిస్తుంది

*భువనగిరి రూరల్ జులై 5 ప్రభాతవార్త*

: ప్రజా సేవలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను గ్రామాలకు సైతం విస్తరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ వారు ఉచిత మేఘ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హనుమంతరావు హాజరై రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. యశోద హాస్పిటల్ కు చెందిన పదిమంది వైద్యుల బృందం కలెక్టరేట్ సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు ఏ వృత్తిలో ఉన్న ఆరోగ్య పరిరక్షణ అనేది ముఖ్యమని, కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ అధ్యక్షులు పలువుల నాగేశ్వరరావును అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ తరుపున మరెన్నో ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లు వీరారెడ్డి, భాస్కరరావు, డిఆర్ డిఓ నాగిరెడ్డి, డిఎంహెచ్ఓ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ, రోటరీ 3150 గవర్నర్ నామిని హరిహర ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్, శెట్టి బాలయ్య యాదవ్, ప్రకాష్ రెడ్డి, ఎంపల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింగరావు, మాజీ కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, రోటరీ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్దే నా లక్ష్యం

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి,మంత్రి బండి సంజయ్‌ల చేతులమీదుగా సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





ఎన్నికల సమయంలో అంతవరకే రాజకీయాలు.. ఆ తర్వాత వార్డు మెంబర్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మనకు ఓట్లు వేసిన గెలిపించిన ప్రజల మనోభావాలకు అనుగుణంగా నాయకులము అన్న విషయాన్ని మర్చిపోయి, ప్రజలకు సేవకులుగా వారి అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేసినప్పుడే ప్రజలు మనల్నను ఆశీర్వదిస్తారని, హక్కున చేర్చుకుంటారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలో1కోటి 56 లక్షల వ్యయంతో, వీణవంక మండలంలో 18 అంతర్గత సీసీ రోడ్లను నిర్మించగా, కరీంనగర్ నుండి వీణవంకకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బిజెపి పార్టీ శ్రేణులు బండి సంజయ్‌కుమార్ ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. వీణవంకలో నిర్మాణమైన 18 సీసీ రోడ్లను మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో మరో 78లక్షల వ్యయంతో 13అంతర్గత సీసీ రోడ్లను ఇరువురు చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందే పలుచోట్ల గ్రామ దేవతలకు, పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో 20వేల కోట్ల రూపాయల వ్యయంతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజల అవసరాలను గుర్తించి, నెంబర్ 1 పార్లమెంట్‌గా అభివృద్ధిలో తీర్చిదిద్దానని, మరిన్ని నిధులు అభివృద్ధి పనులకు తీసుకువస్తానని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి అగ్రగామిగా తీర్చిదిద్దడమే పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులకు రాజకీయాలు, పార్టీలు పక్కనపెట్టి ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం కలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తున్నానని మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. జాతీయ ఉపాధి పథకం కింద ఈ నిధులను తీసుకువచ్చినట్లు మంత్రి విలేకరులకు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడి ఆశయాలకు అనుగుణంగా రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్‌కు తీసుకువచ్చాననంటే అధిక శాతం రోడ్ల నిర్మాణం కోసమేనన్నారు. అత్యధికంగా పార్లమెంట్‌కు నిధులు తీసుకువచ్చి గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సిఆర్ఐఎఫ్ నిధులతో పాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంట్ స్థానం సింహ భాగాన నిలిచిందన్నారు. ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే రాష్ట్రమైన, జిల్లానైన, గ్రామమైన రవాణ సౌకర్యాలు బాగుంటేనే అభివృద్ధి చెందుతుందన్నారు. తాను మొదటిసారి ఐదు సంవత్సరాలు ఎంపిగా ఉన్నప్పుడు రెండేళ్లు కరోనా వ్యాధి రావడంతో అభివృద్ధి అగిపోయిందన్నారు. అయిన ప్రజల కోసం ప్రధాని మోడిని ఒప్పించి, మెప్పించి కరీంనగర్‌కు భారీ నిధులు తీసుకువచ్చానని, ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంక మరిన్ని నిధులు తీసుకువచ్చే అవకాశం తనకు వచ్చిందని బండి సంజయ్‌కుమార్ ప్రజలకు వివరించారు. మొదటిసారి ఎంపి అయినప్పుడు బిజెపి రాష్ట్ర బాధ్యతలు అప్పుడు అప్పగించినప్పుడు రాష్ట్రమంతా తిరగవల్సి వచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్‌ను నెంబర్1గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అందరు ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి పనిచేస్తున్నానని ఆయన అన్నారు. అన్ని గ్రామాలు, అన్ని మండలాలు అభివృద్ధి చేస్తున్న సిఐఆర్ఎఫ్ నిధుల కింద 291కోట్లను ఖర్చు చేసి, 341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినట్లుగానే జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంట్ స్థాయిలో 31కోట్ల 13లక్షల రూపాయలు ఖర్చు చేసి, రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు 650కోట్ల నిధులను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేయడం జరిగిందని బండి సంజయ్ స్పష్టం చేసారు.

### జాతీయ రహదారులకు మహార్దశ..

ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆశీస్సులతో ఎంపిగా ఎంపికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు ఐదు వేల కోట్లకుపైగా ఖర్చు చేయడం జరిగిందని, కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు నేషనల్ హైవేలను ఏవిధంగా అభివృద్ధి చేస్తున్నామో.. మీ అందరికి తెలిసిన విషయమే. మరికొద్ది రోజుల్లోనే కరీంనగర్-జగిత్యాల రోడ్డు నిర్మాణ పనులను చేపట్టబోతున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ త్వరలోనే మొదలుకాబోతుందని ఆయన అన్నారు. ఏ రాజకీయ పార్టీలైన, ఏ స్థాయి రాజకీయ నాయకులైన ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి అభివృద్దే లక్ష్యంగా, మా ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తామంత సిద్దంగా ఉన్నామని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని మంత్రి బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అందరం కలిసి పనిచేయాలని కోరుకుంటున్నట్లు బండి సంజయ్‌కుమర్ అన్నారు. ఈ కార్యక్రమాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, సంపెల్లి సంపత్‌రావు, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కెడిసిసి జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సింగిల్ విండో చైర్మన్లు పొనగంటి సంపత్, రాజేశ్వర్‌రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, అడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, తోట లక్ష్మణ్, సరిగొమ్ముల వెంకటేష్, గాజుల భాస్కర్‌లతోపాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### హుజురాబాద్ అభివృద్ధికి.. చేయుతనివ్వండి..

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర మంత్రిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా అభివృద్ధి పనులకు సంపూర్ణ సహకారం అందించాలని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి మంత్రి బండి సంజయ్‌కు విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హుజురాబాద్ శాసనసభ స్థానానికి సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని, అభివృద్ధికి నిధులు విడుదల చేయడంలో తత్సారం చేస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను హుజురాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి పనులకోసం సంపూర్ణంగా మరిన్ని నిధులు అందించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కోరారు.

# యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

## కనుమరుగవుతున్న గుట్టలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ శివారులో గుట్టల నుండి కొందరు వ్యక్తులు అక్రమమట్టి తవ్వకాలకు పాల్పడుతు ప్రభుత్వానికి ఆదాయానికి గండి పడటమే కాకుండా పర్యావరణానికి కూడా హాని కలుగుతుండడంతో పాటు నేల కోతకు గురవుతుందని గ్రామస్తులు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారుకొందరు అధికారుల నిరక్ష్యం వల్ల అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు అక్రమ మట్టి తవ్వకాల వల్ల ట్రాక్టర్ల రాకపోకలు పెరిగి ఇతర వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని ఇట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు



# ప్రభుత్వం పథకాల్లో జర్నలిస్టులను భాగస్వామ్యం చేస్తాం

- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లను ప్రభుత్వ పథకాలలో భాగస్వాములను చేస్తామని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పరంగా తనవంతుగా కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.శనివారం మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులు అందరికీ భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. రాజకీయాలకతీతంగా పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పత్రికలు ప్రజలకు వారధిగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజల సంక్షేమం ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై పాత్రికేయులు తమ ఆలోచన విధానాన్ని వార్తల రూపంలో అందజేయాలని కోరారు. మంథని ప్రాంత జర్నలిస్టుల సమస్యల కోసం తాను రాజకీయాలకు వచ్చినప్పటి నుంచి కృషి చేస్తున్నట్లు తెలిపారు గతంలో వారి అభివృద్ధి కోసం అనేక విధాలుగా సహకరించానన్నారు. మంథనిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సీఎస్ఆర్ నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. పాత్రికేయులకు ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాస్ పథకాల మంజూరు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవల టియుడబ్ల్యూజే జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, కోశాధికారి తగరం రాజు, కార్యవర్గ సభ్యులు లక్కాకుల నాగరాజు లను శాలువాలతో మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు, ప్రెస్ క్లబ్ సభ్యులు అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాబు, పెండ్యాల రామ్ కుమార్, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్యలు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి

◊ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి పట్టణాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించి పలు ప్రదేశాలను పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శించిన అనంతరం పాఠశాల సమీపంలో గల శిథిలావస్థలో ఉన్న గదులను వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించి లోతట్టు ఉన్న ప్రాంత ప్రజలను వరదలు వచ్చే సమయం కంటే ముందుగానే అప్రమత్తం చేయాలని, వర్షాకాలంలో వరదలతో గోదావరి నది ప్రవాహం పెరుగుతుందని ,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం స్థానికంగా అగరువత్తులు తయారు చేస్తూ స్వయం ఉపాధి పొందుతున్న వారిని కలిసి ప్రోత్సహించారు. చివరగా ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గడువు తీరిన మందులను ఎట్టి పరిస్థితిలో వాడకూడదని వైద్యాధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవ అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఇంచార్జ్ తహసిల్దార్ సుమన్, సిబ్బంది పాల్గొన్నారు

# జెట్ స్కి స్కూటర్ తరలింపును అడ్డుకున్న బిఆర్ఎస్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ లోయర్ మానేరు నదిలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి ప్రస్తుత శాసనసభ్యుడు గంగుల కమలాకర్ నేతృత్వంలో.. నగరపాలక సంస్థకు కేటాయించిన సీఎం అస్యూరెన్స్ నిధుల ద్వారా కొనుగోలు చేసిన జెట్ స్కి స్కూటర్ ను శనివారం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని.. బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు.లేక్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కరీంనగర్ నగర ప్రజల డబ్బులతో కొనుగోలు చేసిన స్కూటర్ ను వెంటనే తిరిగి తీసుకురావాలంటూ నినాదాలు చేశారు.. ధర్నా విషయం తెలుసుకున్న పర్యాటకశాఖ అధికారులు తిరిగి జెట్ స్కి స్కూటర్ ను మానేరు నదిలో యధాస్థానానికి చేర్చారు. ఈ సందర్భంగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి లో హైదరాబాద్ తర్వాత రెండో స్థానంగా ఉంచేందుకు వందల కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందులోనే భాగంగా 24 టీఎంసీల నీటి నిలువ సామర్థం గల లోయర్ మానేరు నదియందు పర్యాటక రంగంగా అభివృద్ధి చేసెందుకు మానేరు నదిలో రెండు జెట్స్ కి స్కూటర్లను, క్రూకీజ్ బోట్ ను కొనుగోలు చేసి,కాలేశ్వరం జలాలతో మానేరు నదిలో ఎప్పుడూ 20 టీఎంసీలు తగ్గకుండా నీరు నిల్వ ఉంచమన్నారు .పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు బోట్లను నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకప్పుడు మానేరు నది వద్ద పర్యాటకులతో కలకలలాడేదని.. ఇటు మానేరు నది తో పాటు దక్షి ణ భారతదేశంలోనే కరీంనగర్ నగరం ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో మానేరు రివర్ ఫ్రంట్ లాంటి ఒక గొప్ప ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఒప్పించి,కరీంనగర్ కు తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు.కరీంనగర్ ప్రజల డబ్బులు ద్వారా కొనుగోలు చేసిన జెట్ కి స్కూటర్ను తిరిగి తెప్పించడమే అందుకు నిదర్శనం అన్నారు. కరీంనగర్ ప్రజల ఆస్థి కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్,ఏవి రమణ, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, బిఆర్ఎస్ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆసంపెల్లి వినయ్ సాగర్
- తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా..

మానకొండూర్, ప్రభాతవార్త :



పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు, మాన కొండూరు మండల ఇంచార్జ్ ఆసంపల్లి వినయ్ సాగర్ డిమాండ్ చేశారు. శనివారం మానకొండూర్ మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ్ద శ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబ ర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపెల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా కూడా విద్య రంగంలో ఎలాంటి మార్పు రాలేదని విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. మార్పు మార్పు అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులను పట్టించు కోవడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడు స్తున్న ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఒకపక్క కాలేజీ యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ కట్టాలని విద్యార్థులను తల్లిదండ్రులను వేధిస్తున్న కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యకు స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించని లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అనంతరం మండల తాహ సిల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భోగేశ్వర్, నాయకులు సన్నీ నితీష్, బన్నీ, మనోజ్, దీపక్,విజయ్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వెల్ది,జిపి కార్యదర్శి వెంకటరమణ**

మానకొండూర్, ప్రభాతవార్త :

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్ది గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ తెలిపారు. శనివారం మండలంలోని వెల్ది గ్రామంలో శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ కోసం(అబేట్) జిపి సిబ్బందితో స్ప్రే చేయించారు. గ్రామంలోని ప్రజలకు దోమ కాటుతో డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటి రోగాలు వస్తాయని వాటి వల్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. గ్రామంలోని ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో నీటి నిలువ లేకుండా చూసుకోవా లన్నారు. గ్రామంలో మురికి కాలువలో ని చెత్తా,చెదారాన్ని తొలగిస్తూ, బ్లీచింగ్ పౌడర్ ను చల్లించామని తెలిపారు. మీ ఇంటి వద్దకు వచ్చే గ్రామ పంచాయతీ వాహనంలో నే తడి పొడి చెత్తను వేరు చేస్తూ వేయాలన్నారు. రహదారులపై ఎలాంటి చెత్తాచెదారాన్ని వేయవద్దని సూచించారు. పరిశుభ్రమైన, ఆదర్శవంతమైన గ్రామం కోసం ప్రజలందరూ సహకరిం చాలని పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ కోరారు. జిపి కారో బార్ మహేందర్, జి పి సిబ్బంది పాల్గొన్నారు.



## ఐఐటీలో సీటు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో చదువుచున్న ఇందుర్తి గ్రామానికి చెందిన శ్రీనివాస్, రేణుక కుమార్తె జి సాత్విక 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్థానిక ముల్కనూర్ మోడల్ స్కూల్లో చదివింది. పదో తరగతిలో 566 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకును సాధించింది. ఐఐటి బాసర వారు ప్రకటించిన ఫలితాలలో సాత్వికకు మొదటి ఫేజ్ కౌన్సెలింగ్ లో సీటు సాధించిందని ప్రిన్సిపల్హర్జిత్ కౌర్ శనివారం రోజున విలేకరులతో తెలిపారు. విద్యార్థిని సాత్వికను మండల విద్యాశాఖ అధికారి వి పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాత్విక తల్లిదండ్రులు, ఇందుర్తి గ్రామస్థులు అభినందించారు

## ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ ఈ వీ ఎం గోడౌన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ ఈ వీ ఎం గోడౌన్ కేంద్రంను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ వి ఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు. శనివారం ఈవీఎం గోడౌన్ కేంద్రంను సందర్శిం చడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జగిత్యాల రెవెన్యూ డివిజ నల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరిం టెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## పారమిత పాఠశాలలో ఎన్నికల కార్యక్రమం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం,పద్మనగర్ పారమిత హెరిటేజ్ సి.బి.యస్.సి. పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను శనివారం నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగా నికి, క్రమశిక్షణ రంగానికి,సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇబ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని, ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ,ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ముఖ్య అతిథి గా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యా యులను,విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న పాధాన్యత, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తులో విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా,ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఎన్నికలు నిర్వహించబడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత,అనూకర్ రావు,రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, వినోద్ రావు,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 90 లక్షలతో డ్రైనేజీ నిర్మిస్తాం

- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్సిరిసిల్ల రహ దారిలో బాహుపేట వద్ద డ్రైనేజీ నీరు వెళ్లే దారి లేక రోడ్డుపై వరద నీరు నిలవడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీ లించారు.మ్యాపును పరిశీలించి డ్రైనేజీ నీరు వెళ్లేందుకు పలు సూచనలు చేశారు. తాత్కాలి కంగా నాలా ఏర్పాటు చేసి నిల్వ ఉన్న నీరు వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనా లశాఖ డిఈని, ఎంపీ డీవోను ఆదేశించారు. శాశ్వత పరిష్కారం కోసం రూ. 90 లక్షలతో డ్రైనేజీ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రోడ్లు భవనాల కొత్తపల్లి తహసిల్దార్ ఆర్ వెంకటలక్షి మ్మ,ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా..కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధే నా లక్ష్యం..

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మంత్రి బండి సంజయ్‌ల చేతులమీదుగా సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో అంతవరకే రాజకీయాలు.. ఆ తర్వాత వార్డు మెంబర్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మనకు ఓట్లు వేసిన గెలిపించిన ప్రజల మనోభావాలకు అనుగుణంగా నాయకులము అన్న విషయాన్ని మర్చిపోయి, ప్రజలకు సేవకులుగా వారి అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేసినప్పుడే ప్రజలు మనల్నను ఆశీర్వదిస్తారని, హక్కున చేర్చుకుంటారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలో1కోటి 56 లక్షల వ్యయంతో, వీణవంక మండలంలో 18 అంతర్గత సీసీ రోడ్లను నిర్మించగా, కరీంనగర్ నుండి వీణవంకకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బిజెపి పార్టీ శ్రేణులు బండి సంజయ్‌కుమార్ ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. వీణవంకలో నిర్మాణమైన 18 సీసీ రోడ్లను మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో మరో 78లక్షల వ్యయంతో 13అంతర్గత సీసీ రోడ్లను ఇరువురు చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందే పలుచోట్ల గ్రామ దేవతలకు, పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో 20వేల కోట్ల రూపాయల వ్యయంతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజల అవసరాలను గుర్తించి, నెంబర్ 1 పార్లమెంట్‌గా అభివృద్ధిలో తీర్చిదిద్దానని, మరిన్ని నిధులు అభివృద్ధి పనులకు తీసుకువస్తానని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి అగ్రగామిగా తీర్చిదిద్దడమే పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులకు రాజకీయాలు, పార్టీలు పక్కనపెట్టి ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం కలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తున్నానని మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. జాతీయ ఉపాధి పథకం కింద ఈ నిధులను తీసుకువచ్చినట్లు మంత్రి విలేకరులకు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడి ఆశయాలకు అనుగుణంగా రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్‌కు తీసుకువచ్చాననంటే అధిక శాతం రోడ్ల నిర్మాణం కోసమేనన్నారు.



అత్యధికంగా పార్లమెంట్‌కు నిధులు తీసుకువచ్చి గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సిఆర్ఐఎఫ్ నిధులతో పాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంట్ స్థానం సింహ భాగాన నిలిచిందన్నారు. ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే రాష్ట్రమైన, జిల్లానైన, గ్రామమైన రవాణ సౌకర్యాలు బాగుంటేనే అభివృద్ధి చెందుతుందన్నారు. తాను మొదటిసారి ఐదు సంవత్సరాలు ఎంపిగా ఉన్నప్పుడు రెండేళ్లు కరోనా వ్యాధి రావడంతో అభివృద్ధి అగిపోయిందన్నారు. అయిన ప్రజల కోసం ప్రధాని మోడిని ఒప్పించి, మెప్పించి కరీంనగర్‌కు భారీ నిధులు తీసుకువచ్చానని, ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంక మరిన్ని నిధులు తీసుకువచ్చే అవకాశం తనకు వచ్చిందని బండి సంజయ్‌కుమార్ ప్రజలకు వివరించారు. మొదటిసారి ఎంపి అయినప్పుడు బిజెపి రాష్ట్ర బాధ్యతలు అప్పుడు అప్పగించినప్పుడు రాష్ట్రమంతా తిరగవల్సి వచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్‌ను నెంబర్1గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అందరు ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి పనిచేస్తున్నానని ఆయన అన్నారు. అన్ని గ్రామాలు, అన్ని మండలాలు అభివృద్ధి చేస్తున్న సిఐఆర్ఎఫ్ నిధుల కింద 291కోట్లను ఖర్చు చేసి, 341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినట్లుగానే జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంట్ స్థాయిలో 31కోట్ల 13లక్షల రూపాయలు ఖర్చు చేసి, రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు 650కోట్ల నిధులను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేయడం జరిగిందని బండి సంజయ్ స్పష్టం చేసారు.

### జాతీయ రహదారులకు మహార్దశ..

ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆశీస్సులతో ఎంపిగా ఎంపికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు ఐదు వేల కోట్లకుపైగా ఖర్చు చేయడం జరిగిందని, కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు నేషనల్ హైవేలను ఏవిధంగా అభివృద్ధి చేస్తున్నామో.. మీ అందరికి తెలిసిన విషయమే. మరికొద్ది రోజుల్లోనే కరీంనగర్–గిత్యాల రోడ్డు నిర్మాణ పనులను చేపట్టబోతున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ త్వరలోనే మొదలుకాబోతుందని ఆయన



అన్నారు. ఏ రాజకీయ పార్టీలైన, ఏ స్థాయి రాజకీయ నాయకులైన ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి అభివృద్దే లక్ష్యంగా, మా ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తామంత సిద్దంగా ఉన్నామని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని మంత్రి బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అందరం కలిసి పనిచేయాలని కోరుకుంటున్నట్లు బండి సంజయ్‌కుమర్ అన్నారు. ఈ కార్యక్రమాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యాక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, సంపెల్లి సంపత్‌రావు, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కెడిసిసి జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సింగిల్ విండో చైర్మన్లు పొనగంటి సంపత్, రాజేశ్వర్‌రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, అడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, తోట లక్ష్మణ్, సరిగొమ్ముల వెంకటేష్, గాజుల భాస్కర్‌లతోపాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### హుజురాబాద్ అభివృద్ధికి.. చేయుతనివ్వండి..

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర మంత్రిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా అభివృద్ధి పనులకు సంపూర్ణ సహకారం అందించాలని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి మంత్రి బండి సంజయ్‌కు విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హుజురాబాద్ శాసనసభ స్థానానికి సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని, అభివృద్ధికి నిధులు విడుదల చేయడంలో తత్సారం చేస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను హుజరాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి పనులకోసం సంపూర్ణంగా మరిన్ని నిధులు అందించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కోరారు.




# నృత్య కళాకారులకు ప్రశంసా పత్రాలు అందించిన కేంద్ర మంత్రి

వీణవంక, ప్రభాత వార్త:



కూచిపూడి నృత్యంలో గత సంవత్సరం హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం లో వరల్డ్ రికార్డు పొందిన వీణవంక మండల కేంద్రానికి చెందిన బత్తిని సహశ్రీ, వేముల సరివిక, కాసర్ల లాస్యలకు శనివారం మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లు గిన్నిస్ రికార్డ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్, బిజెపి నేతలు నరసింహరాజు, మాజీ అధ్యక్షుడు ఆది రెడ్డి, బిజెపి సీనియర్ నేతలు మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, మడుగురి సమ్మిరెడ్డి, ఉడుత కుమార్, బిఆర్ఎస్ నేతలు ముసిపట్ల తిరుపతి రెడ్డి, సాధవ రెడ్డి, రాయిశెట్టి లత తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ను బాధితులకి అందించిన సిఐ రామకృష్ణ గౌడ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



బెల్లంపెల్లికి చెందిన జంజీరాల మనోహర్ తండ్రి రాములు అనే వ్యక్తి జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద తన ఒప్పొ ఏ 57 మొబైల్ ను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ ని సంప్రదించగా జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నంబర్ ద్వారా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ని పట్టుకొని బాధితునికి అందజేశారు. ఎవరైనా తన మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో అప్‌లోడ్ చేపించుకోవాలని జమ్మికుంట సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ సూచించారు.

# మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు సన్మానం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ను శనివారం హుజురాబాద్ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ.... కమిషనర్ సమ్మయ్య హుజురాబాద్ కు వచ్చినప్పటి నుండి పట్టణంలో పారిశుద్ధం మెరుగైందని, కమిషనర్ చొరవతో ఉద్యోగులు కలిసి 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో మెరుగైన స్థానంలో హుజురాబాద్ మున్సిపాలిటి ని నిలపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ పాషా, కోశాధికారి దుర్గా జి, ప్రచార కార్యదర్శి గంజి జయవర్ధన్, జిల్లా కౌన్సిలర్లు పి. లక్ష్మి నారాయణ, చింత ఆగయ్య, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఈలసాగరం వీరాస్వామి, కబడ్డి సమ్మిరెడ్డి, వేల్పుల రత్నం, మాజీ ఎంఈఓ ఆర్. రాజయ్య, గంగిశెట్టి జగదీశ్వర్, కె. వెంకటరెడ్డి, ఏఈ బోర్గాల మొగిలి, జున్నోతుల రామ్ రెడ్డి, ఎన్. తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది కలకోటి మహేందర్ కు పరామర్శ

**-- ఆర్ఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే**

**కమలాపూర్, ప్రభాత వార్త:** న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ అన్న కలకోటి రాజేందర్ శనివారం అనారోగ్యంతో అకాల మరణం చెందగా ప్రజా సంఘాల నాయకులు కలకోటి మహేందర్ తో పాటు, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రజక రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్ఆర్పిఎస్) రాష్ట్ర చాపర్తి కుమార్ గాడ్గే ఆధ్వర్యంలో మృతదేహంపై నివాళులు అర్పించారు. అనంతరం చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన కలకోటి రాజేందర్ మరణించడం చాలా బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రజాసంఘాల నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కళాకారులు వెన్నెల శ్రీనాథ్, గోల్కొండ బుచ్చన్న, దిక్కార కవి సత్య కలకోటి, నాయకులు నేరెళ్ల బస్వరెడ్డి, గడ్డం స్వామి, సందెల రవీందర్, చుంచు విజయేందర్ మోరే ఐలయ్య, మాదాసి శ్రీనివాస్, మాదాసి సుదర్శన్, గిన్నారపు మైబు, గిన్నారపు ప్రసంగి, మాదాసి సుధాకర్, కొలిపాక సురేష్, మాదాసి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**-జులై 9న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి**

**-సింగరేణి కార్మిక సంఘాల జెఎసి నాయకుల పిలుపు**



గోదావరిఖని, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరిం చుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ గనిలో జరిగిన గేట్ మీటింగ్‌లో సింగరేణి కార్మిక సంఘాల జెఎసి నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, సదానందం, మెండె శ్రీనివాస్, వడ్డెపెల్లి శంకర్, కట్ట విశ్వనాథంలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్‌ల విధానాన్ని రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను యథావిధిగా ఉంచాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ 4 కోడులుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా, కార్మిక సంఘాలు లేకుండా, వేతన కమిటీలు లేకుండా కార్మికులను, కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని, అనేక పోరాటాల ద్వారా 44 చట్టాలను సాధించుకోవడం జరిగిందని, వీటిని కాపాడుకోవడం కోసం ఈనెల 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్తు సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు సంకె అశోక్, మానాల శ్రీనివాస్, సిర్ర మల్లికార్జున్ తదితరులున్నారు.

# పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్‌ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం డి.సత్యనారాయణ రావు ఆర్జీ 1 ఏరియాలోని మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌ను సందర్శించి, అక్కడ త్వరలో చేపట్టనున్న 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ సంబంధించి పనుల గురించి అధికారులతో చర్చించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫిజికల్ రిపోర్ట్, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంకు సంబంధించిన పలు విషయాల గురించి వ్యాప్కోస్ సంస్థతో చర్చించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. ఇది సింగరేణిలోనే మొట్ట మొదటి సారిగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ అని, ఇందుకు సంబంధించిన పనులను త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే కంపెనీకి ఇది ఒక గొప్ప విజయం అని, రానున్న రోజులలో మరిన్ని కొత్త ప్రాజెక్‌ల నిర్మాణంలో కీలక మలుపుగా అభివర్ణించారు. రానున్న రోజులలో పోటీ దృష్ట్యా సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తే కాకుండా థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్, విండ్ ఎనర్జీతో పాటు మూతబడిన ఉపరితల గనులలో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్‌ల ద్వారా కూడా విద్యుత్ ఉత్పతి చేయుటకు ఈ 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్



ప్లాంట్ కీలకమని అన్నారు. కాలానికి అనుగుణంగా కంపెనీ కూడా నూతన టెక్నాలజీతో పోటీ పడుతూ దేశంలోనే అత్యుత్తమ సంస్థగా ఏర్పాటు అవుతుందని అన్నారు. డైరెక్టర్ వెంట ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, ఇన్‌ఛార్జి ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, కార్పొరేట్ అధికారులు మురళీధర్, విశ్వనాథ్, ప్రభాకర్, శ్రీనివాస్, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, సర్వే అధికారి లక్షి   మ్రరాజం, సివిల్ వసంత కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, మల్లికార్జున్, ఇతర అధికారులున్నారు.

### మున్సిపల్ కార్మికులు

## దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈ నెల 9 జాతీయ సమ్మెకు కార్మిక ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయని సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. రామగుండంలో మున్సిపల్ కార్మికులకు సమ్మె కరపత్రాలు సిఐటియు నాయకులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికుల్ని పెట్టుబడిదారి వర్గం మరింత దోపిడీ చేసే విధంగా, కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా, సమ్మె చేయకుండా కనీస వేతనం అనకుండా, పని గంటలు పెంచి కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, కనీస పెన్షన్ రూ.9వేలు నిర్ణయించాలని తదితర డిమాండ్లతో జ్యులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి పాల్గొన్నారు.

## నూతన పార్కు పనులను ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద శ్రీశ్రీశ్రీ దుర్గ మాత అమ్మ వారి ఆలయ కమిటీ వారి అభ్యర్థన మేరకు శనివారం నూతన పార్కు ప్రారంభోత్సవానికి డైరెక్టర్ ఈఅండ్ఎండి సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పార్కు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో మొక్కలు నాటి నూతన పార్కు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ పార్కును సుమారు 5 లక్షల అంచన వ్యయంతో ఒక నెల రోజుల వ్యవధిలో వివిధ రకాల ఫల, పుష్పాది మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం విరజిల్లెలా సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ పార్కు అభివృద్ధి కావడం వలన ఇక్కడ దుర్గ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు, రాజీవ్ రహదారి ప్రక్కన ఉండటం వలన రోడ్డు నుండి వెళ్ళు వాహన దారులు, పాదచారులకు ఈ పార్క్ అందరికి సేదా తీరుటకు ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్ఓటూజిఎం ఆంజనేయ ప్రసాద్ డిజిఎం ఫారెస్ట్ కర్ణ, అనటికల్ ల్యాబ్ సైంటిఫిక్ ఆఫీసర్ హరిసింగ్, అధికారులు వసంత్ కుమార్, వీరారెడ్డి, టెంపుల్ కమిటీ సభ్యులు కొయ్యడ మల్లేష్, నరసింహారెడ్డి, రమేష్, అనిత, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త:




రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థులు 14 సంవత్సరాల బాలుర విభాగంలో సంప్రీత్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ .గోల్డ్ మెడల్, 600 మీటర్లలో గోల్డ్ మెడల్, ఎస్ గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్,లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ సాధించారు. 14 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్,600 మీటర్ బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 6వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మున్సిపల్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది దేశోపంతుల కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని ఆదివారం పెద్ద కర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు, నీలయ్య, సత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జ్యులై 9న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లో శనివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో నాయకులు పాల్గొన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దు కోసం సింగరేణి కార్మిక వర్గం దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, శశాంక్, జాబు తిరుపతి, శ్రీను, మహేందర్ రెడ్డి, రాజు, రఘు, నారాయణరెడ్డి, శ్రీకాంత్, కొమ్ము కృష్ణ తదితరులున్నారు.

# విద్యార్థి దశ నుండి సహకార సంఘాల పై అవగాహన అవసరం

### సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐక్యరాజ్యసమితి ఈ 2025 సంవత్సరము ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించినందున సహకార సంఘాల ఆవశ్యకతను విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించుటకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి కరీంనగర్ జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో శ్రేష్టమైన ప్రపంచ నిర్మాణానికి సహకార సంఘాల ఆవశ్యకత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు అధ్యక్షులు వెలుమ మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ 2025 సంవత్సరంలో సహకార సంవత్సరముగా గుర్తించినందున సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యతను వాటి అవసరాన్ని ఈ సమావేశాల ద్వారా రైతులకు అవగాహన కల్పించవచ్చుని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోమ్ సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి ఈ సహకార సంఘాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. రైతుకు కావలసిన అన్ని అవసరాలను గత కొన్ని సంవత్సరాలుగా సహకార సంఘాల ద్వారానే అందుతున్నాయని తెలిపారు. చొప్పదండి సహకార సంఘం ద్వారా అనేక కార్యక్రమాలు రైతులకు కావలసిన సదుపాయాలను కల్పించామని ఇటీవల కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రం ప్రారంభించామని , ఇందులో నాణ్యమైన ఔషధాలను అత్యంత తక్కువ ధరకే దొరుకుతాయని ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనవి చేశారు. సహకార అధికారిని జమున మాట్లాడుతూ ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో సహకార సంఘాలు ఏర్పడ్డాయని వీటి ద్వారానే రైతులు ఆర్థికంగా బలపడ్డారని ప్రతి మండలానికి ఒకటి నుండి మూడు సహకార సంఘాలు ఉన్నాయని అన్ని సహకార సంఘాలు రైతులకు కావలసిన ఎరువులు, రుణాలు సకాలంలో అందిస్తున్నందున రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా సహకార సంఘాల పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సంఘాలను బలోపేతం చేస్తున్నాయని తద్వారా రైతులకు కావలసిన అన్ని సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. సహకార సంఘాల్లోని పాలకవర్గము మరియు సిబ్బంది సహకార సూత్రాలను విలువలను పాటిస్తూ సంఘాలను మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్ద మహేష్ గౌడ్ గారు డైరెక్టర్ గారు స్కూల్ ప్రిన్సిపల్ జంగం శ్రీనివాస్ గారు, సంఘ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# లబ్ధిదారులకు అందుబాటులోనే అంగన్వాడి కేంద్రాలు

### వసతుల కల్పనకు కృషి

### డిడబ్ల్యుఓ సరస్వతి

### వార్త కథనానికి స్పందన



**చొప్పదండి ప్రభాతవార్త,** అంగన్వాడి కేంద్రాలను లబ్ధిదారులకు అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు ఈ మేరకు ఈనెల 4న ప్రభుత్వ భవనాలలోకి అంగన్వాడి కేంద్రాల తరలింపుతో తీవ్ర ఇబ్బందులు అనే శీర్షిక ప్రచురితం కావడంతో వారు స్పందించి చొప్పదండి పట్టణంలోని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు షెడ్యూల్ కులాల సమీకృత భవనంలో నాలుగు అంగన్వాడి సెంటర్లు హరికృష్ణ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న మూడు అంగన్వాడి సెంటర్లను స్వయంగా పరిశీలించి స్థానిక వసతులను తెలుసుకున్నారు ప్రభుత్వ భవనాలలో అంగన్వాడి కేంద్రాలు ఉంటే వసతులు ఉంటాయని ఉద్దేశంతో మార్పు చేశామని అందుబాటులో ప్రభుత్వ భవనాలు ఉంటే తప్పకుండా మార్పు చేస్తామని తెలిపారు పట్టణంలోని పాత గ్రామపంచాయతీ భవనము ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో గతంలో గ్రంథాలయాన్ని నిర్వహించగా ప్రస్తుతం అది ఖాళీగానే ఉండడంతో ఈ రెండు భవనాలను పరిశీలించారు మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు మండల విద్యాధికారి పి మోహన్ కు చరవాణిలో సంభాషించారు ప్రభుత్వ పాఠశాలల్లో గదులను కేటాయించాలని కోరారు విద్యార్థుల సంఖ్య పెరిగిందని అందుబాటులో ఖాళీ గాదులు లేవని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలపై టీ డబ్ల్యూ ఓదృష్టి పెట్టారు పాత గ్రామపంచాయతీ భవనం లో మరమ్మత్తులు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మరమ్మతులకు లిఖితపూర్వకంగా లేఖను సమర్పించాలని సిడిపిఓ నర్సింగ రాణి ని ఆదేశించారు జిల్లా కలెక్టర్ కు పరిస్థితులను వివరిస్తానని తెలిపారు పాఠశాలకు గతంలో వచ్చిన పిల్లల గర్భవతుల సంఖ్యను ప్రస్తుతం అంగన్వాడి సెంటర్లు దూరం కావడంతో వస్తున్న పిల్లల గర్భవతుల సంఖ్యను పరిశీలించారు అన్ని అంగన్వాడి పక్క భవనాలలో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు వాష్ రూములు విద్యుత్తు సౌకర్యం నీటి వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగ్ రాణి సూపర్వైజర్ కిరణ్ మై అంగన్వాడి ఉపాధ్యాయులు గొల్లపల్లి లలిత పిట్టల కోమల స్వరూప దండే మల్లేశ్వరి గుండేటి లావణ్య సులోచన పలువురు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

## మల్యాల లో పెద్దపులుల సందడి

మల్యాల, ప్రభాతవార్త



మొహరం వేడుకల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో పెద్దపులుల సందడి నెలకొంది, శని వారం అనేకమంది యువకులు పెద్దపులి వేషాధారణలో అంగడి బజార్ వద్ద సందడి చేశారు, పెద్దపులి వేషధారులు అంగడి బజార్ వద్ద గుంపులు గుంపులుగా వచ్చిన పెద్ద పులులు మూకుమ్మడిగా పోటాపోటీగా గంతులేయడం పలువురిని ఆకర్షించింది, పెద్దపులుల సందడిని గ్రామస్తులు తిలకించారు,

## మీడియా అడ్వైజరీ కమిటీ చైర్మన్ సన్మానించిన మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త, ప్రభుత్వం నియమించిన అసెంబ్లీ మీడియా అడ్వైజర్ కమిటీ చైర్మన్గా నియమించిన ఐరెడ్డి శ్రీనివాసరెడ్డిని చొప్పదండి శాసనసభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు పని విధానాలు ప్రజల్లోకి వెళ్లాలంటే మీడియా ద్వారానే సాధ్యమని అన్నారు

## మల్యాల లో35 మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం కు చెందిన 35 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజులైన రూ ,7 లక్షల 18 వేల రూపాయల విలువ గల చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రైతు వేదికలో కాంగ్రెస్ నాయకులు అందజేశారు, కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శని గారపు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెలమ లక్ష్మారెడ్డి ,ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, బండి రవి గౌడ్, కోరే గంగయ్య, గుర్రం వెంకన్న ,మరాటి బుచ్చిరెడ్డి, మల్లయ్య, ఎండి ఇమామ్, బి.వి.రమణ, శంకర్ గౌడ్, విజయ్, కరుణాకర్ పాల్గొన్నారు



# చొప్పదండి వార్త



## తైక్వాండో చాంపియన్స్ ను అభినందించిన కేంద్రమంత్రి బండి సంజయ్

చొప్పదండి ప్రభాతవార్త, జూన్ 23



నుండి 25వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరిగినటువంటి జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన పడకంటి కాశివిశ్వనాథ్, బుసారపు వెంకటేష్ గౌడ్, స్పందన, సౌమ్య, రాంచరణ్, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించి 7 గోల్డ్ , 1 సిల్వర్ , 1 రజత పథకాలు సాధించిన విద్యార్థులను కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువాతో సన్మానించి అభినందించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, మన పార్లమెంట్ పరిధిలోని చొప్పదండి పట్టణ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.నేటి విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ కరీంనగర్ పార్లమెంట్ పరిధి లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి ఉచితంగా సైకిల్ లను 8,9 తేదీల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, కోచ్ శ్రీగాధ సంతోష్, నేషనల్ రేపరి రమ్య మరియు పిల్లల తల్లిదండ్రులు పడకంటి రాజు, శ్రీగాధ లక్ష్మన్, బుసారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించిన డిఆర్డిఓ

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండలంలోని ముత్యంపేటలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పశువుల పాక నిర్మల పనులను శనివారం జగిత్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి రఘువరన్ పరిశీలించారు, ఈ సందర్భంగా పలుచోట్ల మొక్కల నాటారు, కార్యక్రమంలో మల్యాల ఎంపీడీవో స్వాతి ,మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ జలపతి రెడ్డి, లావణ్య పాల్గొన్నారు,అనంతరం ఐకెపి కార్యాలయంలో శ్రీధర్ని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణం డి ఆర్ డి ఓ రఘువరన్ సందర్శించి, స్టాక్ వివరాలు కొనుగోలు పరిశీలించారు, రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు, మండల ఏబీఎం రాజయ్య, హుస్సేన్, ఏపీవో శ్రీనివాస్, మానస, భాగ్య, శ్రీధర్ సీసీలు కృష్ణమోహన్, మల్లేశం, గంగర్నాజ, ప్రభాకర్ పాల్గొన్నారు

## ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు ల ఆహ్వానం

### కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త,** ఓపెన్ టెన్త్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలంగాణ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ ఎక్సలెంట్ పాఠశాల కరస్పాండెంట్ కున మల్ల దేవానంద్ తెలిపార చొప్పదండి పట్టణంలోని ఎక్స్లెంట్ హై స్కూల్లో ఓపెన్ టెన్త్ ఇంటర్ స్టడీ సెంటర్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు తగలిగిన అభ్యర్థులు ప్రవేశాలు పొందేందుకు జులై 11న చివరి తేదీ అని తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

# ఓటర్ లిస్ట్ నుంచి మాజీ ఎమ్మెల్యే పేరు తొలగింపు

**- చెన్నమనేని రమేష్‌బాబు పేరును తొలగిస్తూ వారి గృహానికి నోటీసులు అంటించిన అధికారులు**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరును ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారు. 2009లో ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్ బాబు భారతీయుడు కాదని, అతను అక్రమ మార్గాల ద్వారా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాడని న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. దీనిపై జరిగిన విచారణలో రమేష్‌బాబు భారతీయ పౌరుడు కాదని, జర్మనీ పౌరుడు అని కోర్టు తీర్పు ఇచ్చింది. రాష్ట్ర హైకోర్టు చెన్నమనేని రమేష్ బాబు జర్మనీ పౌరుడని నిర్ధారించినందుకు ఎన్నికల జాబితా నుంచి ఫామ్ 7 ప్రకారం పేరును తొలగిస్తామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే జులై 2 తేదీ లోపు సమాధానం ఇవ్వాలని వేములవాడ లోని నివాసానికి ఇటీవల రెవెన్యూ అధికారులు నోటీసులు అంటించారు. ఈ మేరకు ఓటరు



జాబితా నుంచి పేరును తొల గిస్తూ రమేష్‌బాబు నివాసానికి శనివారం ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, సిబ్బంది నోటీసులు అంటించారు.

## గోరింటాకుతో రోగాలు దూరం

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆషాడమాసం సందర్భంగా శనివారం పాఠశాలలోని మొత్తం విద్యార్థినిలకుగోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ మన భారతదేశ సాంప్రదాయమూఆషాడమాసంలో గోరింటాకు చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వల్ల జూన్,జూలై మాసంలో వచ్చే వాతావరణ మార్పులకు మావన శరీరంలో వచ్చేమార్పులకు సమతుల్యంగా ఉంచడానికి, క్రిమికీటకాలనుండి రక్షపొందడానికి గోరింటాకు ఉపయోగపడు తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డివెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు శిక్షణ తరగతులు

చందుర్తి జులై 5 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో బిఎల్ఓలకు శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల సవరణ, పోలింగ్ బూత్ ల వివరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు, రిసోర్స్ పర్సన్ శ్రీధర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా బిఎల్ఓ ల సందేహాల ను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్,మహేందర్ అన్ని గ్రామాల బిఎల్వోలు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

సింగిల్ విండో తిప్పని శ్రీనివాస్

చందుర్తి,జూలై05: ప్రభాత వార్త :



మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) కార్యాలయం ఆవరణలో శనివారం వనమహోత్సవం కార్యక్ర మాన్ని నిర్వహించారు.అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా పాలకవర్గం సభ్యులతో కలిసి మొక్కలను నాటినట్లు చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, తద్వారా భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన భవిష్యత్ ను అందించగలుగుతామని అన్నారు.కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, సీఈఓ శ్రీ వర్ధన్,వైస్ చైర్మన్ పుల్కం మో హన్, డైరెక్టర్లు పుల్కం లచ్చయ్య,రవి సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాలి మొక్కలు నాటాలి

ప్రభాతవార్త కొనరావుపేట:



పర్యావరణాన్ని కాపాడాలి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని సింగల్ ఇండో కార్యాలయం వద్ద ప్రపంచ సహకార వన మహోత్సవం సందర్భంగా కార్యాలయం ముందు సిబ్బందితో కలసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని మొక్కలు నాటితే అవి వృక్షాలుగా ఏర్పడి వర్షాలు సమృద్ధిగా పడతాయని దీంతో రైతులు అభివృద్ధి చెందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్ రావు సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి , ఫ్యాక్స్ సీఈఓ కేశవులు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి నాయకులులింగారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చతుర్వేద స్మార్త పరీక్షలను పరిశీలించిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్-వేద పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 6 వరకు ఓపెన్ స్లాబ్‌లో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు-చతుర్వేద స్మార్త పరీక్షలను ఆలయ ఈవో రాధాబాయి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులతోపాటు పర్యవేక్షకులు జి.శ్రీనివాస శర్మ ఉన్నారు.

## చందుర్తిలో వాహనాల తనిఖీ

చందుర్తి జులై 5 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో ఎస్ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు, కాగితాలు లేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానులు విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాటాడుతూ వాహనాలు నడిపే వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలని మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పమన్నారు.







## మొక్కలు నాటిన ఫ్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటాలని ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి



అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని సొసైటీ గోదాం ఆవరణలో, డిసిఓ రామకృష్ణ, సూపరిండెంట్ రమ తో కలసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటాలని కోరారు. పకృతి ఎంత పచ్చగా ఉంటే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని, బాధ్యతతో ప్రతి ఒక్కరూ నాలుగు మొక్కలు నాటాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీకాంతారావు, గ్రామ కార్యదర్శి చందన, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

## వేములవాడలో ఘనంగా ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

బీజేపీ రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ 65వ జన్మదిన వేడుకలు వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించి, కార్యకర్తలు సామూహికంగా పాల్గొన్నారు. ఉదయం రాజన్న గుడిలో 65 కొడెలతో మొక్కు చెల్లింపుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 65 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి, కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా, 20 మంది పాల్గొని రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో వేములవాడ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నేతకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తా

-- కేంద్ర మంత్రి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి శనివారం వివిధ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించిన ఆయన హామీ ఇచ్చారు.



# మంథని వార్త

# ప్రజలకు అందుబాటులో లేని ఎక్సైజ్ ఆఫీస్

## దూర భారంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



మంథని రూరల్ ప్రభాతవార్త

పట్టణం లో అందరికీ అందుబాటులో ఉండాల్సిన ఎక్సైజ్ కార్యాలయం పట్టణానికి 3కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎక్సైజ్ కార్యాలయం పట్టణానికి దూర ప్రాంతంలో పట్టణంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు, గుడుంబా విచ్చలవిడిగా విక్రయాలు సాగిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలపై ఎక్సైజ్ కార్యాలయం వద్దకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. తీర ఎక్సైజ్ కార్యాలయం వద్దకు వెళ్ళేసరికి అక్కడ అధికారులు లేక పోవటంతో నిరాశతో వెనుదిరిగి పోతున్నారు. పట్టణానికి దూరంగా ఎక్సైజ్ కార్యాలయం ఉండటంతో అధికారులు తమ ఇష్ట రీతిలో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో చుట్టు పక్కల ప్రాంతాల్లో విచ్చల విడిగా గుడుంబా తయారీ చేస్తే విక్రయాలు సాగిస్తున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోవటంలేదు. ఇది ఇలా ఉండగా మంథని ప్రాంతంలో కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నయాని ఆరోపణలు ఉన్న అధికారులు పట్టించు కోవటం లేదు. ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారులతో, గుడుంబా తయారీ విక్రయదారులతో కుమ్మకై పట్టించు కోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మంథని ఎక్సైజ్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కల్తీ మద్యం విక్రయాలను అరికట్టే విదంగా, గుడుంబా విక్రయాలు జరుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# 30 రోజులలో ఇళ్లు ఖాళీ చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని ఒక కేసు విచారించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 30 రోజులలో కొడుకు ఇళ్ళు ఖాళీ చేయాలని తీర్పును వెల్లడిరచారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వయో వృద్ధులు సంరక్షణ చట్టం పరిధిలోని కేసు విచారించారు. రామగుండం మండలంలోని ఎఫ్‌సిఐ ప్రాంతానికి చెందిన ఒక వృద్దురాలు తన కుమారుడు తన సంక్షేమం, పోషణ చూసుకోవడం లేదని తనని మానసికంగా వేదిస్తూ భయ బ్రాంతులకు గురిచే స్తున్నాడని, అంతే కాకుండా రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయుటకు ఇచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగలేదని తెలుపుతూ తన భర్త నిర్మించిన ఇంటి నందు తన మిగిలిన శేష జీవితాన్ని అందులో ప్రశాంతంగా గడపాలని, తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయించి తనకు న్యాయం చేయమని కోరుతూ కలెక్టర్‌కు తల్లిదండ్రులు, వయోవృద్దుల పోషణ, సంరక్షణ చట్టం, 2007 క్రింద దరఖాస్తు చేసుకున్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దరఖాస్తును పరిశీలించి తల్లిదండ్రులు, వయో వృద్దుల పోషణ, సంరక్షణ చట్టం, 2007 క్రింద అప్పీలుగా నమోదు చేసి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి విచారణ జరుపగా అర్జీదారు కుమారుడు అర్జీదారు యొక్క పోషణ, సంక్షేమం సరిగా చూసుకోవడం లేదని అందువల్ల అర్జీదారు మానసికంగా వేదనకు గురిఅవుతున్నాడని తెలిసింది. ఈ విషయంలో అర్జీదారు యొక్క కుమారుడికి ఇంటి నుండి ఎందుకు ఖాళీ చేయకూడదో తెలుపుటకు నోటీసులు జారీ చేయగా అర్జీదారు కుమారుడు ఆ ఇల్లు వారసత్వ సంపద అని, అందులో తనకు వాటా కలదని తెలిపినారు. ఈ అంశంలో పూర్తి విచారణ జరిపి తల్లిదండ్రులు, వయో వృద్దుల పోషణ సంరక్షణ చట్టం, 2007 లోని సెక్షన్ (23) , 21(3)(బి) నియమం క్రమం అర్జీదారు యొక్క భద్రత, శ్రేయస్సు గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని అర్జీదారు యొక్క కుమారుడిని (30) రోజులలో ఇంటిని ఖాళీ చేస్తూ ఇకపై అర్జీదారునకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఈ ఆదేశాలను ఉల్లంఘించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ ఆదేశాల అమలు జరిగేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి, పెద్దపల్లి సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాద్యత వారి సంతానంపై ఉంటుందని, వారిని నిరక్ష ్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు గైకోనబడునని కలెక్టర్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రాణుల మనుగడకు ప్రకృతే ఆధారమని, ఆ ప్రకృతిని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని పెద్దపల్లి రూరల్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ అన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు సబ్బితం గ్రామంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ హితాన్ని కాంక్షి ంచే ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ భూతాన్ని, కాలుష్య రక్కసిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగేడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మేడగోలి శివయ్య, బూతు అధ్యక్షులు బర్ర సదానందం, సుద్దాల సతీష్, లక్షి ్మ, ముంజ రాజేంద్రప్రసాద్, మామిడి ఉమేష్, రెండ్ల వేణు, నక్క శ్రీనివాస్, గంట నవీన్, రాజాం శ్రీనాథ్, మహేష్, గణేష్ తదితరులున్నారు.

## కెటిఆర్‌ను కలిసిన హరీష్ రెడ్డి



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి శనివారం కలిశారు. ఇటీవల భారత దేశానికి వచ్చిన ఎన్ఆర్ఐ బిఆర్ఎస్

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువుల సహాయం సహృదయం చాటుకున్న ఎస్.ఐ కుమారస్వామి.

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలనికి చెందిన ఎస్.ఐ కుమారస్వామి నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. మగ్గిడి గ్రామానికి చెందిన భార్య,భర్తలు బోర్లకుంట శంకరయ్య ఆతని భార్య లక్షి ్మకి గతంలో కమ్మునూర్ గ్రామంలో జరిగిన వాహన ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా గ్రామానికి చెందిన వారి ద్వారా వారి కుటుంబ దిన పరిస్థితిని తెలుసుకున్న ఎస్సై వారి కుటుంబానికి పోలీస్ తరఫున సాధ్యమైనంత సహాయం అందించడానికి ముందుకు వచ్చి వారికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను సహాయంగా అందజేసినట్టు తెలిపారు. నిరుపేద కుటుంబానికి సహాయపడటానికి ప్రతి ఒక్కరూ ముందుండాలని తెలిపారు. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసిన ఎస్.ఐ కుమారస్వామిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ పోలీస్ బృందం కానిస్టేబుల్ సత్యానారాయణ పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షున్నీ సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్ ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జె యు) జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మంథని వార్త ఆర్సి ఇంచార్జ్ కొమురోజు చంద్రమోహన్ ను శనివారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ఉప అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రమోహన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమార్ తో పాటు పలువురు జర్నలిస్టులు, జిల్లా గ్రంధాలయం చైర్మన్ అన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు స్థలం కేటాయించాలి



మంథని రూరల్ ప్రభాతవార్త

ఫిష్ పాండ్ స్థలం మత్స్య పారిశ్రామిక సంఘం కు కేటాయించాలని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మత్స్య పారిశ్రామిక సంఘం సెక్రటరీ గుండ రాజు, మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 202 మంది సభ్యులు చేపలు పట్టే వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రభుత్వం ఫిష్ సాండ్ కోసం మంథని అయ్యగారి చెరువు వద్ద ఎకరం 38 గుంటలు కేటాయించిందని, ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అన్యక్రాంతం అవుతుందని వారు తెలిపారు. మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు కేటాయించి, చేప పిల్లల పెంపకం కేంద్రం మంజూరు చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అట్టెం రాజు, సుంకరి జగదీష్, సబ్బని సమ్మయ్య, తీగల సమ్మయ్య, అంకరి కుమార్, గంధం వెంకటస్వామి, పోతరవేణి నడిపి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ విరసం సభ కరపత్రం ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నేడు హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న విప్లవ రచయితల సంఘం సభకు సంబంధించిన కరపత్రాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం ఆవిష్కరించారు. ప్రజాస్వామిక వాదులు, రచయితలు, విద్యార్థి, కార్మిక, మేధావులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ నాయకులు బొంకూరి లక్ష ్మణ్, నక్క సత్యనారాయణ,రెడ్డిరాజుల సంపత్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా నాయకులు గుమ్మడి కొమరయ్య, పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, కారెంగుల సరేందర్, బండి శంకర్, ఆవునూరి జగన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు

◆పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

పెగడపల్లి-ప్రభాతవార్త:





గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఆరవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా



మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం కోసం ప్రభుత్వం నిధులు వెచ్చిస్తుందన్నా రు. పల్లె దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. మద్దులపల్లి గ్రామానికి చెందిన వికలాంగ విద్యార్థి మండలానికి మంత్రి పర్యటన వచ్చినప్పుడు మూడు టైర్ల మోటార్ సైకిల్ కావాలని మంత్రికి విన్నవించగా మంత్రి స్పందించి ఆరవెల్లిలో వికలాంగ విద్యార్థి మనోజ్ కు ట్రై స్కూటీని అందజేశారు. వికలాంగ శాఖ మంత్రిగా ట్రై స్కూటీని మొదటగా నియోజవర్గంలోని పెగడపల్లి మండలంలో పంపిణీ చేయడం ఎంతో సంతోషం అన్నారు. త్వరలో అయితిపల్లి గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు , పేద ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిఎంహెచ్ఓ ప్రమోద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి నరేష్, అనూష, ఆరవెల్లి గ్రామ నాయకులు ఆరెల్లి కాంతయ్య, పన్నాటి నవీన్, రామాంజనేయులు, మండల నాయకులు ఓరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, అమీరీ శెట్టి లక్ష్మీనారాయణ, సత్తిరెడ్డి, పూసాల తిరుపతి, తడగొండ రాజు, సింగసాని స్వామి, కుంచె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## నృసింహాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావించాలి

**తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి**

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావించాలని తోగుట పిఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తొగుట ఆశ్రమ ఉత్తర పిఠాధిపతి శ్రీ మధుసుదానంద మహాస్వామితో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి స్వాములకు దేవస్థానం అధికారులు,అర్చకులు పూర్ణకుంభ స్వాగతంతో ఆలయం లోనికి ఆహ్వానించారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం పాలకమండలి ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంచలనలకు నిలయంగా సర్కారు బడులు

-బీర్ పూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం..

-బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన 6 గురు విద్యార్థులు..

-అభినందించిన మండల విద్యాధికారి సిరుప నాగభూషణం

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి సంచాలనం సృష్టించారు. శుక్రవారం రోజు విడుదల చేసిన బాసర త్రిబుల్ ఐటీ మొదటి విడత ప్రవేశ ఫలితాలలో ఇంతవరకు ఎప్పుడు కనివిని ఎరుగని విధంగా సర్కార్ బడుల విద్యార్థులు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. మండలంలోని బీర్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు కే.అమూల్య,ఎస్.అశ్విత, ఎం.శ్రీహిత, తుంగుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు హర్ష,సువిష్ణరాణి ,నరసింహులపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఒక విద్యార్థి జాహ్నవి ఎంపిక కావడం జరిగిందని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యా యులు భాస్కర్ రెడ్డి, సంఘనబట్ల మూర్తి, నాగభూషణం,తెలియజేశారు. త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మండల విద్యాధికారి సిరుప నాగభూషణం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్రిబుల్ ఐటీ బాసరకు కండ్లపల్లి మోడల్ స్కూల్ నుండి 8 మంది విద్యార్థుల ఎంపిక

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

















జగిత్యాల మం డలం రూరల్ కండ్ల పల్లిలో గల పీఎం శ్రీ తెలంగాణ మోడ ల్ స్కూల్ లో 10వ తరగతి పూర్తి చేసిన 8 మంది విద్యార్థులు యం.రాజేష్ వి.కార్తీష టి.దీపికా రాణి. టి.అక్షిత డి.కీర్తన 6.డి .రిషిత బి.హర్షిణి ఆర్.మహతి త్రిబు ల్ ఐటీ బాసర కు ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సి పల్ సరితా దేవి వైస్ ప్రిన్సి పల్ నాగేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు

## యువత క్రీడల్లో రాణించాలి

**సీఐ వెంకటేశ్వర్లు**

చందుర్తి,జూలై 05: ప్రభాతవార్త:



యువత క్రీడలో రాణించాలని,క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శరీరక దారుఢ్యం పెంపొందిస్తాయని చందుర్తి సీఐ గాండ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం సిపిఎల్ 3 క్రికెట్ పోటీల ముగింపు వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలతో పోటీ తత్వంతో పాటు స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు క్రమశిక్షణతో కూడిన నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. అనంతరం గెలుపొందిన విజేందర్ వారియర్స్,శ్రీను 11 జట్లకు బహుమతులను అందజేశారు. గత కొన్నేళ్లుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజును అభినందించారు. క్రీడల నిర్వహణకు కృషిచేసిన మాజీ జెడ్పిటిసి నాగం కుమార్,మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు, నాయకులు సిరికొండ శ్రీనివాస్, రాజశేఖర్,లను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై జిల్లెల రమేష్, మాజీ ఎంపిటిసి మ్యాకల గణేష్, రహీం క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళా హక్కులకు మార్గదర్శక కోర్సురిప్రొడక్టివ్ జస్టిస్ పై ఉచిత సర్టిఫికేట్ కోర్సు

డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మహిళా మరియు బాల హక్కులపై అవగాహన పెంచే లక్ష్యంతో రిప్రొడక్టివ్ జస్టిస్ పై షేరింగ్ ఆఫ్ ది నాలెడ్జ్ కార్యక్రమంలో భాగంగా ఉచిత సర్టిఫికేట్ కోర్సు ను అందిస్తున్నట్లు చేతన సైకాలజీ లెర్నింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డా అట్ల మాట్లాడుతూ ఈ కోర్స్ గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ ద్వారా నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమంపై ఆధారపడి ఉంటుందని, ఈ కోర్సులో 70!! కంటే ఎక్కువ స్కోర్ సాధించి, గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) సంజీవి శాంతకుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ నితిన్ మాలిక్ మరియు సెంటర్ హెడ్ డాక్టర్ ఆశా వర్మ నుండి సర్టిఫికేట్ ను తాను అందుకున్నట్లు గుర్తు చేశారు. ఈ కోర్సులో రిప్రొడక్టివ్ హక్కులు, సురక్షిత గర్భస్రావం సేవలు, మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ది ప్రెగ్నెన్సీ సవరణ చట్టం 2020, ట్రాన్స్ జెండర్ మరియు వికలాంగుల హక్కులు, సరోగేసీ మరియు బయోఎథిక్స్ వంటి ముఖ్య అంశాలు చర్చించడం జరుగుతుంది అని అన్నారు. ఇది భారతదేశంలో రిప్రొడక్టివ్ జస్టిస్ పై మొదటి కోర్స్ అని డాక్టర్ రెడ్డి వివరిస్తూ, ఇది చట్టపరమైన, వైద్య, నైతిక మరియు సామాజిక అంశాలను కలిపి అధ్యయనం చేస్తుంది. ఈ జ్ఞానాన్ని ఉచితంగా అందించడం ద్వారా న్యాయ, వైద్య మరియు సామాజిక రంగాల్లో పనిచేసే వారిని సాధికారత పర్చడం మా లక్ష్యం అని పేర్కొన్నారు.

# విద్యార్థుల శాతాన్ని పెంచాలి

**⊙విద్యార్థుల హాజరు పర్యవేక్షించాలి ⊙కాలేజీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం ⊙కలెక్టర్ పమేలా సత్పతి**






కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చేలా ప్రోత్స హించాలని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు పెంచాలన్నారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పర్యవేక్షి ంచాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో జూనియర్ కాలేజీ విద్యార్థుల వసతి అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అవసరమైన మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం నుండి సమకూరుస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు తదుపరి ఉన్నత విద్యలో ఉచితంగా ప్రవేశాలు, అనేక అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి వెసులుబాట్లను తెలియ జేసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలు ఉన్నచోట్ల ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అంశాన్ని అధికారులతో చర్చిస్తామని తెలిపారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ దరఖాస్తు మార్గదర్శకాలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వి.గంగాధర్, ఓపెన్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

**ఐటి మంత్రి డి.శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:





ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూవిద్యా , వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిరక్ష ్యంల్లో చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తి చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నేర్పించాలనే లక్ష ్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆన్నయ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ కాచే, ఒడ్నల శ్రీనివాస్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు**

-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

-15లో












## ప్రమాదకరంగా... ప్రధాన రహదారి

**- పట్టించుకోని అధికారులు**

**- ఇబ్బందుల్లో ప్రయాణికులు**

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి నుంచి మంథనికి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారగా, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఖమ్మంపల్లి నుంచి బిట్టుపల్లి వరకు సుమారు 6 కిలోమీటర్ల మేరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులకు ప్రయాణం నరకయాతనగా మారింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఖమ్మంపల్లిలో ఏర్పాటైన ఇసుక రీచ్‌లకు నిత్యం వందలాది లారీలు రాకపోకలు సాగించడంతో రోడ్డు పూర్తిగా పెద్ద పెద్ద గుంతల మయం అయ్యి నరకప్రాయంగా మారింది. ఈ మార్గం గుండా ఏదైనా అంబులెన్స్ రావాల్లన్న, వెళ్లాలన్న ఇబ్బందులు పడుతున్న ప్రజలు వాపోతున్నారు. రాత్రి వెళ్లల్లో ప్రయాణం చేసే వారు ప్రమాదాల బారీన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోని రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## దేశ సంపదను దోచి పెట్టడం ఎంత వరకు న్యాయం

**సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.** దేశంలో ప్రజలు కట్టె పన్నులతో నడిచే కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక పెట్టుబడి దారుల సంస్థలకు దోచి పెట్టడం ఎంత వరకు న్యాయమని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కలిసి ఈ నెల 9న దేశ వ్యాప్త సమ్మెను చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చాయని, ఈ సమ్మెకు సిపిఐ పార్టీ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అధిక పన్నులు చెల్లించే 72 శాతం సామాన్యులలో కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని ఆయన తెలిపారు.